ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 17 డిసెంబర్ 2025 | ■ 14 పేజీలు

2



- లేకుంటే డబ్బులు వాపస్ ఇవ్వండి
- ఓటర్లతో ఎన్నికల్లో ఓడిన సర్పంచ్ అభ్యర్థి వ్యవహారం
- కుటుంబ సభ్యులతో ఇంటింటికీ వెళ్లి ఓటమి పాలైన అభ్యర్థి నిలదీత
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బాలాజీ అనుకోడ, చింతలమానేపల్లి మండలాల్లో ఘటన


# పసుపు బియ్యం పట్టండి!

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని, సామగ్రిని భారీ పోలీస్ బందోబస్తు నడుమ తరలించారు. ముఖ్యంగా, తాజాగా ఆసి ఫాబాద్ జిల్లా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు గుర్తించిన నేపథ్యంలో అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. నిర్మల్ జిల్లాలో ముధోల్, బైంసా, బాసర, కుభీర్, తానూరు మండలాల్లో 124పంచాయతీలకు ఎన్నికలు జరుగుతుండగా, 386 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచనలు చేశారు. బోథ్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్నికలు జరగనుండగా, పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ చివరి విడత ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంది. డిసెంబర్ 20న పంచాయతీల తొలి సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## తుది సమరానికి రెడీ

# ఫైనల్ ఫైట్..!





- నేడే ఆఖరి పోరాటం
- మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- మండల కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ
- బ్యాలెట్ బాక్సులు, సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల ప్రత్యేక నిఘా
- వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పరిశీలన
- తెల్లవారితే పోలింగ్ ■ ఓటర్లకు ప్రలోభాలు
- ఓటర్లకు నగదు, మద్యం, చికెన్ పంపిణీ
- కుమ్రంభీం జిల్లాలో భద్రత కట్టుదిట్టం
- నేటితో ముగియనున్న 'పంచాయతీ' పోరు
- 20న సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం

10

### సింగరేణి సీఎండీగా
## దేవరకొండ కృష్ణ భాస్కర్



14

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..
- మాతృ విభాగానికి సీఎండీ బలరామ్ నాయక్

## విజిలెన్స్ అధికారుల తనిఖీలు



14


- ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఆకస్మిక తనిఖీ
- ప్రైవేటు వ్యాపారుల పత్తి కొనుగోళ్లపై ఆరా..

# ఉపాధిహామీ.. ఖతం..!

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పల్లెల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు తెచ్చిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'ను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను లోక్ సభ సభ్యులకు అందజేయడమే కాకుండా లోక్ సభ అనుబంధ కార్యకలాపాల జాబితాలోనూ ఈ బిల్లును చేర్చింది. శీతాకాల సమావేశాల్లో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్ 2025ను ప్రవేశపెట్టనుంది. కొత్త చట్టం ద్వారా గ్రామాల్లో 125 రోజుల ఉపాధి హామీ ఇవ్వనున్నారు. వికసిత్ భారత్ 2047 లక్షానికి అనుగుణంగా గ్రామీణ అభివృద్ధికి బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రెడీ అయ్యారు. కొత్త పథకం ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గణనీయ మార్పులు రానున్నట్లు తెలుస్తోంది.

- 2005లో ఎంజీఎన్ఆర్టీప ప్రారంభం
- మంగళం పాడేందుకు కేంద్రం సిద్ధం
- వికసిత్ భారత్ 2047లక్ష్యంగా కొత్త పథకం
- 100 నుంచి 125 రోజులకు పని దినాలు
- వలసలను తగ్గించేందుకు కీలక నిర్ణయాలు
- శీతాకాల సమావేశాల్లో లోక్ సభకు బిల్లు



13

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో
## మావోయిస్టుల కలకలం

- సిర్పూర్ (యూ) అడవుల్లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పోలీసుల అదుపులో 16 మందితో పాటు మావో అగ్రనేతలు
- వెంటనే హైదరాబాద్‌లోని డీజీపీ ఆఫీసుకు తరలింపు..
- అరెస్టయిన వారిలో బర్సీదేవా, బడే చొక్కారావు..
- మొబైల్ సిగ్నల్స్‌తో మావోల స్థావరం కనిపెట్టిన పోలీసులు
- భారీగా ఆయుధాలు స్వాధీనం ■ ఏజెన్సీ ప్రాంతంలో కలకలం
- నక్సల్స్ అరెస్టును అధికారికంగా ప్రకటించని పోలీసులు-14





# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలి

- ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి..
- ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- గుడిహత్నూర్, తలమడుగు మండలాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

**తలమడుగు, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సిబ్బందికి సూచించారు. మంగళవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సాబగ్రి డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పరిశీలించి సిబ్బందికి పలు



సూచనలు చేశారు. అనంతరం, తలమడుగు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రంలోని అన్ని కౌంటర్లను సందర్శించి పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే వారికి అప్పగిస్తున్న పనులను ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించాలని, ప్రతీ రెండు గంటలకు ఒకసారి రిపోర్టు పంపాలన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా అదే రోజు జరిగేలా చూడాలన్నారు. మూడో విడత ఎన్నికల సందర్భంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వీటిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. ఓటర్ల సజావుగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎన్నికలను ప్రశాంత వాతవరణంలో జరిగేలా చూడాలని సూచించారు. డిఎల్పిఓ ఫణీందర్, తహసీల్దార్ కవిత రెడ్డి, ఎంపీడీవో ఇంతియాజ్, రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ప్రత్యేక అధికారి మనోహర్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శంకర్, రిటర్నింగ్, ప్రిసైడింగ్, మాస్టర్ ట్రైనర్లు సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లాలో మూడవ విడత రాండమైజేషన్ పూర్తి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో పకడ్బందీగా పూర్తి చేశారు. మొదటి రెండు దశలు సమన్వయంతో విజయవంతంగా పూర్తయ్యాయని, మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించేలా కృషిచేయాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావువ్వకుండా చూడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల మౌలిక వసతులను కల్పించి వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఓటర్లు సజావుగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎన్నికలను ప్రశాంత వాతవరణంలో జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ బోజన్న, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులను అభినందించిన మాజీ మంత్రి

**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ లను మంగళవారం మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సన్మానం చేశారు. నిర్మల్, దిలావర్పూర్, సారంగాపూర్, కుంటాల లోకేశ్వరం, మామడ మండలాల్లో గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



### మూడో విడత ప్రంచాయతీ

## ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు
- ఫలితాల అనంతరం ర్యాలీలకు అనుమతి లేదు..
- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన చర్యలు తప్పవు



**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బైంసా డివిజన్లో బుధవారం నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ పరంగా భద్రత చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. బైంసా, ముధోల్, తానూర్, కుబీర్, బాసర మండలాల్లో 124 పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు అవుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎన్నికలను ప్రశాంతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించినందుకు పార్టీల అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఎన్నికల్లో గొడవలు చేసిన, ప్రలోభాలకు గురిచేసిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయవద్దని తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని అన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు, ఏరియా డామినేషన్ పార్టీలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్‌తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**లోకేశ్వరం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆత్మహత్యలకు పాల్పడితే సమస్యలు పరిష్కారం కావని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కావని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. లోకేశ్వరం మండలంలోని రాయాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం కుటుంబ సమస్యలతో సుద్ద వాగులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నిస్తుండగా.. గ్రామస్తులు గమనించి లోకేశ్వరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన బ్లూ కోట్స్ సిబ్బంది సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని ఆయనను రక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించారు. విధుల్లో అప్రమత్తత కనబరిచి నిండు ప్రాణాన్ని కాపాడిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.





## ఓటు వేయలేదు..
# నా డబ్బులు ఇచ్చేయండి

**చింతలమానేపల్లి,డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
కొమరం భీమ్ జిల్లాలోని చింతలమానేపల్లి మండలం, బాలాజీ అనుకోడా గ్రామంలో జరిగిన స్థానిక ఎన్నికల ఫలితాల తర్వాత ఓ విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి, తనకు ఓటు వేయని గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి, తాను ఎన్నికల ముందు వారికి ఇచ్చిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరు అభ్యర్థి ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు కొంత డబ్బును పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. అయితే, పోలింగ్ ముగిసి, ఫలితాలు వెలువడిన తర్వాత ఆయన ఓటమి పాలయ్యారు. దీంతో ఆగ్రహం చెందిన ఆ అభ్యర్థి, తన గెలుపు కోసం సహకరించలేదని భావించిన ఓటర్ల ఇళ్లకు మద్దతుదారులతో కలిసి వెళ్లారు. స్థానికుల కథనం మేరకు.. అభ్యర్థి గ్రామస్తులను నేరుగా మీరు మాకు ఓటు వేయలేదు. కాబట్టి మేము మీకు ఇచ్చిన డబ్బులు మాకు వెనక్కి ఇచ్చేయండి అని నిలదీశారు. ఈ దృశ్యాలను కొందరు గ్రామస్తులు తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం స్థానికంగా కలకలం సృష్టిస్తున్నాయి. ఓటర్లకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేయాలని ప్రయత్నించడం ఒక ఎలక్షన్ నియమావళి ఉల్లంఘన అయితే, ఓటు వేయలేదనే కారణంతో ఆ డబ్బులను వెనక్కి అడగడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక వింత పోకడగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఫిర్యాదులు అందడంతో, జిల్లా ఎన్నికల అధికారులు మరియు స్థానిక పోలీసులు దృష్టి సారించారు. ఓటర్లను ఈ విధంగా బెదిరించడం లేదా వేధించడం చట్టరీత్యా నేరం అవుతుందా అనే కోణంలో విచారణ చేపట్టే అవకాశం ఉంది. గ్రామస్తులు మాట్లాడుతూ, "ఓటు ఎవరికి వేయాలనేది మా వ్యక్తిగత హక్కు. డబ్బులు ఇచ్చి ఓటు వేయించుకోవాలని అనుకోవడం, ఓడిపోయిన తర్వాత వెనక్కి అడగడం సరికాదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.



## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు

# పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

- 938 సిబ్బందితో ఎన్నికలకు పోలీసు బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల వద్ద163 బిఎన్ఎస్ఎస్ అమలు
- 20 లక్షల విలువ చేసే 2550 మద్యం స్వాధీనం
- జిల్లాలో 756 వ్యక్తులు బైండోవర్
- జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల పరిశీలన
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నందు మూడవ విడతలో 6 మండలాలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గుడిహత్నూర్, బోథ్ నందు ఉన్న బందోబస్తు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సూచనలు చేశారు. మూడవ విడతలో జిల్లా వ్యాప్తంగా భాగంగా 6 మండలాలలో ఎన్నికలు జరగనుండగా అందులో 37 క్లస్టర్లు, 25 రూట్‌లతో, 151 గ్రామాల నందు 204 పోలింగ్ లొకేషన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా 43 గ్రామాల నందు ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. ఈరోజు నుండి పోలింగ్ స్టేషన్లో పరిధిలో 163 బిఎన్‌ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికలను గొడవలు సృష్టించే వారిని 756 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. మూడు విడుదల బందోబస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో 128(33 మూడవ విడత) క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31 (10 మూడవ విడత) షాడో ఏరియాలలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు ప్రక్రియలో 20 స్టాటిక్ ఫోర్స్(ఎస్సై స్థాయి అధికారులు) , పోలింగ్ స్టేషన్లో, క్లస్టర్ల లో, రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎస్పీలు, నలుగురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హెూంగార్డ్స్, రిజర్వు సిబ్బంది, సాయుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 5 పోలీస్ స్టేషన్లలకు అదనపు ఎస్పీ, డిఎస్పి స్థాయి అధికారులతో పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలి. వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారాలు ముగిసిన సందర్భంలో బయట వ్యక్తులు గ్రామాలలో ఉండరాదు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు. ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలన్నారు. గెలిచిన అభ్యర్థులు టపాకాయలు పేల్చరాదన్నారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలో 1.5 కిలోల గంజాయి మరియు దాదాపు 20 లక్షల విలువ చేసే 2554 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నగదు, మద్యం, డబ్బు బహుమతులకు ప్రలోభపడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 70 కేసులలో 200పై చిలుకు మందిపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నియమాపాలని కచ్చితంగా అమలు చేయాలన్నారు.

# మంచిర్యాల జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎటువంటి ఇబ్బంది ఉన్న పోలింగ్ సిబ్బందికి తెలియజేయాలన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సిఐటియు ఆశ వర్కర్ యూనియన్ మంగళవారం జిల్లా వైద్యాధికారి రాజేందర్ కు వినతిపత్రం అందించారు. పెండింగ్ డిమాండ్ పరిష్కరించి పనికి తగ్గ పారితోషకం చెల్లించాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజాత గంగామణి కమల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**నేరడిగొండ, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంగళవారం బొందడి గ్రామానికి మద్యం తరలిస్తున్న క్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ మద్యం పట్టుకున్నట్టు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు మాలవత్ బిక్కు (40) పట్టుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఇమ్రాన్ మాట్లాడుతూ.. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటర్లను ప్రలోభం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ తెలియజేశారు. అందులో భాగంగానే మంగళవారం రోజున నిర్మల్ జిల్లా నుండి నేరడిగొండలోని బోధిడి గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ అభ్యర్థి మధుకర్ రాథోడ్ విజయానికై తరలిస్తున్న 22 బాటిల్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పెంబి మండలం నిర్మల్ జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇద్దరిపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపే నిజమైన నాయకున్ని ఎంచుకోవాలని తెలిపారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

## రిమ్స్ ఎదుట కార్మికుల నిరసన

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకత్వంలో నిరసన తెలిపారు. మంగళవారం రిమ్స్ ఆసుపత్రి ధర్నా చేసారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడూపు ప్రభాకర్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి సమస్యలు పరిష్కరించాలని రిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడుతున్న ఇంత వరకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలలో జమ చేయాలేదన్నారు. పెండింగ్ వేతనం వెంటనే చెల్లించాలని, కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని, సీనియార్టీ ప్రకారం పేషెంట్ కేర్ ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పింఛన్ 5000 రూపాయలు చెల్లించి వయసు పైబడిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు కేటాయించాలని గతంలో ఉన్నటువంటి కాంట్రాక్టర్లు ఏరియల్స్ ఇవ్వకుండా పోయారని పెండింగ్లో ఉన్న ఏరియల్స్ ఇప్పించాలన్నారు. గతంలో సాధించుకున్నటువంటి సంవత్సరానికి 15 లీవులు ఇవ్వకుండా ప్రసూతి సెలవులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు మోసం చేశారని వెంటనే సంవత్సరానికి 15 లీవులు, ప్రసూతి సెలవులు మహిళా కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఏఐటీయూసీ నాయకత్వంలో 15 రోజులు సమ్మె చేస్తే పోయిన కాంట్రాక్టర్ సమస్యల మీద అగ్రిమెంట్ రాసిచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అనసూయ, ఉమర్, లక్ష్మి, గంగామణి, మోహన్, ప్రమోద్, రాణి, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## కార్మికులకు క్వార్టర్స్ కేటాయింపు

**మందమర్రి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్‌లో సింగరేణి ఎన్‌సీడబ్ల్యుఏ ఉద్యోగులకు మంగళవారం రోజున క్వాటర్స్‌కి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌కు మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 112 క్వాటర్స్ ప్రకటించారు. అలాగే 200 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. 29 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి.. అలాగే శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం ఆసిఫ్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల నేపథ్యంలో కఠిన ఆంక్షలు

- సెక్షన్ 163 అమలు-ప్రశాంత ఎన్నికలే లక్ష్యం - పోలింగ్ కేంద్రాల వద్ద నిషేధాలు
- ప్రతీ ఒక్కరు కచ్చితంగా ఎన్నికల నిబంధనలు పాటించాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీలకు నిర్వహించనున్న రెండవ సాధారణ ఎన్నికలు-2025ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023లోని సెక్షన్ 163 ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ మేరకు ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీలకు మూడవ దశ పోలింగ్‌ను డిసెంబర్ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు డిసెంబర్ 16 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 18 ఉదయం 10 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని కలెక్టర్ వివరించారు. ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ సమావేశాలు, బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సినిమా, టెలివిజన్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని, ప్రజలను ఆకర్షించే ఉద్దేశంతో సంగీత కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, నాటక ప్రదర్శనల ద్వారా ప్రచారం నిషిద్ధమని తెలిపారు. ఎన్నికల దృష్ట్యా మద్యం విక్రయం, రవాణా, వినియోగంపై ఎక్సైజ్ చట్టం ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాహనాలు ఏర్పాటు చేయడం నేరమని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం, మొబైల్ ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్ల వినియోగం, ఆయుధాలతో సంచారం, అనధికార వాహనాల వినియోగం పూర్తిగా నిషేధించబడుతాయని కలెక్టర్ హెచ్చరించారు. ఏ పోలింగ్ ప్రాంతంలోనైనా ఐదుగురికి మించి గుమిగూడడంపై నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీల మూడవ దశ పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంతంగా సాగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల సమయంలో పూర్తి సహకారం అందించి ప్రజాస్వామ్య విజయానికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సదర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు విధిగా ఎన్నికల సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు.

## గంజాయి మొక్కలు, పటిక స్వాధీనం



**బోథ్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పట్నాపూర్ గ్రామంలో అత్రం నాగరావు అనే వ్యక్తి పంట చేనులో సుమారు 25 గంజాయి మొక్కలు లభ్యం కావడంతో మంగళవారం పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. అంతేకాకుండా నేరడిగొండ మండల కేంద్రంలోని ముక్క శ్రీనివాస్ కిరాణా దుకాణంలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించగా.. సుమారు 405 కిలోల బెల్లం, 640 కిలోల పటిక పట్టుకుని ముక్క శ్రీనివాస్, రబడే శ్యామ్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్, ఎక్సైజ్ సిబ్బంది కార్తీక్, సంధ్యారాణి, మయూరి, అరుణ, మౌనిక పాల్గొన్నారు.



## నాడు ఎంపీటీసీలు
# నేడు సర్పంచులు



**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గతంలో మాజీ ఎంపీటీసీలుగా పని చేసిన ఇద్దరు మహిళలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా విజయం సాధించారు. నిర్మల్ జిల్లా భైంసాలోని దహెగాం పంచాయతీ ఎన్నికల్లో మండల కేంద్రా నికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రాపర్తి జయలక్ష్మి బీజేపీ మద్దతుతో సర్పంచ్ బరిలో నిలిచారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థిపై 242 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే మండలంలోని ఇట్యాల పంచాయతీ సర్పంచిగా గజ్జెల జయలక్ష్మి విజయం సాధించారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసి బీఆర్ఎస్ మద్దతుదారుపై 109 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

# ఎన్నికల విధుల్లో నలుగురు అన్నదమ్ములు



**కుభీర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల్లో అన్నదమ్ములు , అక్కాచెల్లెళ్లు, తండ్రి, కొడుకులు పోటీ చేయడం సాధారణ విషయం. కాన్ని అదే ఎన్నికల్లో ఒకే ఇంటికి చెందిన నలుగురు అన్నదమ్ములు ఒకే మండలంలో విధులు నిర్వహించడం అసాధారణమైన ఘట్టం. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని మూడో విడత సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎన్నికల సిబ్బందికి సామగ్రి పంపిణీ చేసే కేంద్రం వద్ద ఈ అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన రాజులదేవి చంద్రమోహన్, లక్ష్మీ దంపతుల కుమారులైన రమేష్ బాబు, సురేష్ బాబు, విజయ్ కుమార్, నరేష్ బాబు నలుగురు పేదరికంలో మగ్గుతు కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించారు. నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తున్నారు. ఒకే చోట నలుగురు అన్నదమ్ములు ప్రభుత్వ విధుల్లో కలుసుకోవడం చాలా అరుదు. మంగళవారం కుభీర్‌లో ఎన్నికల విధులకు సంబంధించి సామగ్రి పంపిణీ కేంద్రంలో ఈ నలుగురు అన్నదమ్ములు ఒక్కచోట చేరడంతో మండల ప్రత్యేక అధికారి శంకర్‌తో పాటు ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎన్నికల అధికారులు జిలకరి రాజేశ్వర్, తహసీల్దార్ శివ రాజ్, ఆయా శాఖల అధికారులు అన్నదమ్ములను వేదికపైకి పిలిచి అభినందించారు. ఈ సందర్భంగా జిలకరి రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ఘట్టం అపురూపమైనదని అందులోనూ ఎన్నికల ప్రక్రియలో నలుగురు అన్నదమ్ములు ఒకే చోట చేరి భాగస్వాములు అవ్వడం అరుదైన సందర్భంగా అభివర్ణించారు. ఎన్నికల విధులకు హాజరైన సిబ్బంది చప్పట్లతో స్వాగతం పలికారు.



## మూడవ విడత ఎన్నికలకు
# పకడ్బందీగా ఏర్పాట్లు

**మందమర్రి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలు బుధవారం నిర్వహించనున్నారు. మందమర్రి మండలంలో పది గ్రామ పంచాయతీలు ఉండగా.. శంకర్ పల్లి గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా వార్డు మెంబర్ ఎన్నికలు మాత్రమే జరుగుతాయి. మిగిలిన తొమ్మిది గ్రామ పంచాయితీల్లో సర్పంచ్, వార్డు పదవి ఎన్నికలు జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థులు మొత్తం ముప్పై(37) కాగా వార్డు సభ్యుల అభ్యర్థులు 165 పోటీలో ఉన్నారు. మొత్తం 80 పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరుగుతుంది. ప్రతి గ్రామ పంచాయతీకి ఒకరు చొప్పున పది మంది రిటర్నింగ్ అధికారులు ఉండగా, 180 మంది పోలింగ్ సిబ్బందితో పాటుగా అన్ని గ్రామ పంచాయతీలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికలను పర్యవేక్షించడం కోసం మందమర్రి మండలములో మూడు జోనల్ అధికారులు కూడా ఉన్నారు. స్థానిక మోడల్ స్కూల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన క్యాంపులో ఏసిపి రవికుమార్ పాల్గొని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల జరిగే కేంద్రాల వద్ద పోలీసుల భద్రతా బలగాలు ఉంటాయి అని అన్నారు.మండల పరిషత్తు ఎన్నికల ఆఫీసర్ ఎంపిడివో రాజేశ్వర్, తహశీల్దార్ పి, సతీష్ కుమార్ శర్మ ఎలక్షన్స్ సెంటర్ల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన సంబంధిత మండల స్థాయి అధికారులకు తెలిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మండల స్థాయి అధికారులు,సిఐ శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో మందమర్రి ఎస్సై ఎస్. రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ అదనపు ఎస్సై శ్రీనివాస్, ఏఎస్సైలు, ఆరోగ్య శాఖ, రెవెన్యూశాఖ, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ముథోల్ నియోజవర్గంలో పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మూడవ విడత పంచాయతీ పోలింగ్ కుఅన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో లవకుమార్ తెలిపారు. బుధవారం జరగనున్న ఈమూడవ దశ పంచాయతీ ఎన్నికలు సంబంధిత ఎన్నికల అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టి అన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముథోల్ మండలంలోని 19 గ్రామ పంచాయతీల గాను మండలంలోని ఎడ్ బిడ్ తండా, విట్టోలి తండా, గ్రామపంచాయతీలరెండు సర్పంచ్ స్థానాలు అలాగే మండలంలోని53 వార్డులు ఏక గ్రీవం కాగా 17 పంచాయతీల సర్పంచ్‌లకు 113 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మంగళవారం ముథోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలింగ్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు, 17 గ్రామ పంచాయతీలకు గాను ఐదు రూట్ల గాను ఐదుగురిని రూట్ల ఆఫీసర్‌లు ఏర్పాటు చేసి



ఐదు కౌంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు ఈ కౌంటర్ల ద్వారా సంబంధిత జీపీలకు ఎన్నికల సామాగ్రిని ఆర్వో,పీవో, ఓపిఓలకు అందజేశారు అలాగే ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను జిల్లా సీఈవో శంకర్, మండల ప్రత్యేక అధికారి రాథోడ్ సుదర్శన్‌తో పాటు ఎంపీడీవో లవకుమార్, ఎంపీవోశివకుమార్, తాసిల్దార్ శ్రీలత పర్యవేక్షించారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే ఈ ఎన్నికలకు 18అర్వోలు, 180 పిఓలను 274 ఏపీఓలనులను నియమించినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్‌తోపాటు రిజర్వు కౌంటర్, అటెండెన్స్ కౌంటర్‌తో పాటు తదితర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు. ఇంతే కాకుండా ఇద్దరు జోనల్ ఆఫీసర్లతో పాటు ఐదుగురురూటు ఆఫీసర్లను నియమించారు. మండలంలోని మొత్తం 28754 ఓటర్ల కు గాను11844 పురుషులు 14,908 మహిళలు, ఇద్దరు ఓటర్లు ఉన్నారు.

**గట్టి బందోబస్తు...**
బుధవారం నిర్వహించే ఈ పోలింగ్‌కు అందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించేందుకు పోలీసులు ప్రత్యేక బందో బస్తును ఏర్పాటు చేసినట్లు ముథోల్ సిఐ మల్లేష్ తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్‌పై వర్క్ షాప్




**కాగజ్‌నగర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై ప్రత్యేక వర్క్ షాప్ ( కార్యశాల) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సోహమ్ అకాడమీ ప్రతినిధి సంతోష్ హాజరై విద్యార్థులకు రోబోటిక్స్ సాంకేతికతపై ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులచేత స్వయంగా రోబోటిక్స్ లోని మౌలికాంశాలపై ప్రయోగాలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో రోబోటిక్స్ పరిజ్ఞానం అన్ని రంగాలలో విస్తరిస్తున్నందువల్ల విద్యార్థులు ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సోహమ్ అకాడమీ ప్రతినిధి సంతోష్ హాజరై విద్యార్థులకు రోబోటిక్స్ సాంకేతికతపై ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత స్వయంగా రోబోటిక్స్‌లోని మౌలికాంశాలపై ప్రయోగాలు చేయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్ అనేవి ఆధునిక కాలంలో విప్లవాత్మక మార్పులని కాబట్టి విద్యార్థులు ఈ రంగాలలో పరిజ్ఞానం కలిగి ఉండడంతో పాటు ప్రత్యేక నైపుణ్యాలు అలవర్చుకో వాలని సూచించారు. అనంతరం వర్క్ షాప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ జనార్దన్, అధ్యాపకులు రోజ్ మేరీ, దేవేందర్, వెంకటేశం, కృష్ణవేణి, శాంభవి తదితరులు పాల్గొన్నారు.



### 42 శాతం బీసీ రిజర్వేషన్లతో
## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలి

**జన్నారం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చంద్రయ్య కోరారు. మంగళవారం జన్నారంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించలేకపోయారని గుర్తు చేశారు. బీసీలకు న్యాయం జరగాలంటే తప్పనిసరిగా 42 శాతం రిజర్వేషన్ ఉండాలని, రిజర్వేషన్ అమలుచేసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరపాలన్నారు. లేకుంటే బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకులతో ప్రజల సొమ్ముకు భద్రత

**జన్నారం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బ్యాంకులతో ప్రజల సొమ్ముకు భద్రత ఉంటుందని దండేపల్లి అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ వేల్పుల రవీందర్ అన్నారు. మంగళవారం జన్నారం మండలంలోని తిమ్మాపూర్ వివో లీడర్లకు, మహిళలకు బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల ద్వారా ప్రజలకు పొదుపు, ఇన్సూరెన్స్, వాహనం, వ్యవసాయ రుణాలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రహిత లావాదేవీలపై ఆసక్తిపెంచుకోవాలన్నారు. వివో గ్రూప్ సభ్యులు మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

**కుభీర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలం లోని 42గ్రామ పంచాయతీలో మూడో విడత స్థానిక సర్పంచ్ వార్డ్ సభ్యుల ఎన్నికలకు సర్వం సిద్ధమైనట్లు ఎంపీడీఓ సాగర్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలో 42 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఇందులో ముడు పల్సి తండా, జంగావ్, బ్రమేశ్వర్ గ్రామ పంచాయతి లు ఏకగ్రీవం కాగా మిగితా 39 గ్రామ పంచాయతిలో సర్పంచ్ 231 వార్డ్ సభ్యుల కు బుధ వారం స్థానిక ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. దింతో మంగళవారం మండల కేంద్రమైన కుభీర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామాగ్రి నీ అధి



కారులకు పంపిణి చేశారు. దీంతో అధికారులకు ఎన్నికలు నిర్వహణ పక్క ప్రణాళికలతో జరపాలని అధికారులు ఎంపీడీఓ ఆదేశించారు. ఎలాంటి లోటు బాటులకు చోటు కల్పించకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నమన్నారు.



### పద్మశాలి సంఘంలో
## సర్పంచులకు సన్మానం

**సారంగాపూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రం నూతనంగా సర్పంచ్ ఎన్నికైన కునేరు భూమన్న, ఉప సర్పంచ్ అయిరా కృష్ణ రెడ్డి, వార్డు సభ్యులు సప్న నవీన్, మల్లేష్, తోపాటు యాకర్ పల్లె గ్రామ పద్మ శాలి బిడ్డ సర్పంచ్ దివ్యనవీన్‌లను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సంఘం అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాక్షులు భీమాలింగం లు మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసి ప్రజల మెప్పును పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రంలో మాజీ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటాం



**నార్నూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఓటర్ జాబితాలో తమ పేర్లు లేకుండా చేసిన బూత్ లెవల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఖైరదట్వా గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వోపై చర్యలు తీసుకోకపోతే సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు గ్రామంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద గ్రామస్థులు మాడవి నారంజీ రావు పటేల్, సార్ మేడి మాడవి తూకారాం, మాడవి జగన్నాథ్ పటేల్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. బీఎల్‌వో విద్యాన్ నిర్లక్ష్యంతో ఓటర్ జాబితాలో 75 మంది ఓటు హక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 70 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నా నేటికి జాబితాలో చోటు దక్కలేదని వాపోయారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించిన ఐదుగురి పేర్లు సర్పంచ్ ఎన్నికల జాబితాలో లేకపోవడం శోచనీయమన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసేందుకు కొందరి వద్ద బీఎల్‌వో రూ. వంద తీసుకొన్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి బీఎల్‌వోపై తక్షణమే చర్యలతో పాటు విధుల నుంచి తొలగిస్తేనే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడవి భగ్ వంత్ రావ్, మరప జాకు, తోడసం మోతిరం, రాము, చతుర్షావ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లోకి యాకర్‌పల్లి సర్పంచ్



**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. సారంగాపూర్ మండలం యాకర్‌పల్లి గ్రామంలో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో ఇండపెండెంట్‌గా గెలిచిన వడ్లకొండ దివ్య నవీన్ మంగళవారంపార్టీలో చేరారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ దివ్యను ఆయన అభినందించారు.


## ఆత్మహత్యాయత్నం

**జన్నారం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లి గ్రామంలో మంగళవారం ఓ జేసీబీ యాజమాని ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా కడెం మండలం కల్లెడ గ్రామానికి చెందిన వెంబడి శేఖర్ తన జేసీబీతో బాదంపల్లి గ్రామంలోని ఓ రైతు పట్టా భూమిలో ఉన్న మొరాన్ని ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు జేసీబీని సీజ్ చేస్తామని తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన శేఖర్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.



# పాత్రికేయులపై దాడి హేయమైన చర్య

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గుడిపేటలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల వద్ద అక్రమంగా మొరం తవ్వకలు జరుగుతున్నాయని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన పాత్రికేయులపై కాంట్రాక్టర్లు దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి పాల్పడడం అమానుషం అని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తొట్ల మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. నిత్యం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై కథనాలు రాస్తూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడే క్రమంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదనీ, అటువంటి జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య వాదానికి వ్యతిరేకమని మండిపడ్డారు. అక్రమ మట్టి రవాణాపై సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు, రామగుండం పోలీస్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. గతంలో కూడా ఇదే కాంట్రాక్టర్ ఓ పాత్రికేయుడిపై దాడి చేసిన ఘటనలో కేసులు కూడా నమోదు అయ్యాయని తెలిపారు. తక్షణమే దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.






సిర్పూర్ (టి), డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) సిర్పూర్(టి) మండలంలో బీజేపీ పార్టీ నుంచి ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కళ్యాణ మండలంలో నూతన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లానే సిర్పూర్(టి) గ్రామ పంచాయతీ బీజేపీ అభ్యర్థి గెలుపొందడం అభినందనీయమన్నారు. సిర్పూర్(టి) గ్రామ పంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అచ్చెల్లి సర్పంచ్ రాచర్ల రజిత మహేష్, సిర్పూ ర్(టి) మేజర్ పంచాయతీ ఒడ్డెటి నాగమణితో పాటు ఇటిక్యాల పహాడ్, పారిగాం, భూపాలపట్నం, లోనవెల్లి, వెంకట్రావుపేట సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు లావణ్య, సాయి, విలాస్, అశోక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా ఎన్నికైన వారిని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయాలని వారికి సూచించారు. అధికారం వచ్చిందని అహకారాన్ని దరి చేరనివ్వకుండా ప్రజలతో మన్ననలు పొందాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిని అలాగే కొనసాగిస్తామన్నారు. ఓడి పోయిన వారు ఎవరు కూడా అధైర్యపడవద్దని రాజుల్లో అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఓడిపోయిన వారిని అక్కున చేర్చుకుని లీడర్లుగా తయారు చేస్తామన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను సన్మానించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రజల మధ్య ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అధికారం వచ్చిందని అహంకారాన్ని దరి చేరనివ్వకుండా ప్రజలతో మమేకమై మన్ననలు పొందాలని సూచించారు. పార్టీలకు అతీతంగా గారమాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిని అలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఓడి పోయిన వారు అధైర్యపడోద్దని రానున్న రోజుల్లో అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాంచందర్, రుక్మాబాయి, రవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలి

- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- సర్పంచు, వార్డు సభ్యులను సన్మానించిన సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



# ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



కాగజ్‌నగర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం అంకుశాపూర్, రెబ్బెన మండలం ఖైర్గాం, ఆసిఫాబాద్ మండలం రాజంపేట లలో ఏర్పాటు చేసిన 3వ విడత ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడతలో భాగంగా ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలు, విద్యుత్, త్రాగునీరు, రాంప్ సదుపాయాలను కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా ఎన్నికల నియామవళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలి

ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) మంగళవారం బైంసా పట్టణంలో, ముధోల్ నియోజకవర్గంలోని లోకేశ్వరం, కుంటాల, నర్సాపూర్ (జి) మండలాల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచి ఎన్నికైన సర్పంచ్‌లను ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామాలలోని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఘనంగా సన్మానించారు. ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన సూచించారు.




# బోథ్ సర్పంచ్ అభ్యర్థిపై కేసు నమోదు

## ఓటర్లకు డబ్బులు పంచిన ఇద్దరిపై కేసు

## సీఐ గురు స్వామి వెల్లడి

బోథ్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బోథ్ పంచాయతీలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు కొందరు అభ్యర్థులు డబ్బును, మద్యం పంచుతూ, ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తనిఖీలు చేసినట్లు బోథ్ సీఐ గురుస్వామి తెలిపారు.




ఫిర్యాదుదారు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో సర్పంచ్ అభ్యర్థి కుర్మె అన్నపూర్ణ మహేందర్ అనుచరులైన గొర్ల గంగయ్య, గొర్ల లక్ష్మన్ ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదుదారుకు 500 రూపాయల నగదు, పోటీ చేస్తున్న అభ్యర్థి బ్యాలెట్ పేపర్ నమూనాను ఇచ్చి ఓటర్ ను ప్రలోభపెట్టే ప్రయత్నం చేయడంతో ఈ ఇద్దరితో పాటు పోటీ చేస్తున్న అన్నపూర్ణ మహేందర్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా ప్రజలు వినియోగించుకునేందుకు ఎలాంటి ప్రలోభాలు చేయకూడదని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



ఆసిఫాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యఅందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అదనపు కలెక్టర్, డీఈవో దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, సామాగ్రి నిల్వ చేసిన గది, నిత్యావసర సరుకుల నాణ్యత, మెనూ అమలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పరభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరి గోడ ఇతర మౌలిక దుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ పౌషిటక ఆమారంతో కూడిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజనం తారీలో పరిశుభ్రత నిబంధనలను పాటించడంతో పాటు ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగిం చాలని, విద్యార్థులకు శుద్ధమైన నీటిని అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషన విలువలు కలిగిన రుచికరమైన ఆహారం అందించాలని చెప్పారు. నిత్యావసర సరుకులు భద్రత పరిచే గది పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందంచాలని సూచించారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# బ్రహ్మంగారి ఆలయానికి రూ 2.50 లక్షల విరాళం

నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం) హిందూ ముస్లిం బాయ్ బాయ్ అంటూ నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ మంగళవారం మతసామరస్యాన్ని చాటారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పునఃప్రతిష్టాపన పనుల కోసం రూ. 2.50 లక్షల విరాళాన్ని అందించి మానవతను చాటుకున్నారు. బ్రహ్మంగారి ఆలయానికి విరాళం అందించిన గ్రంథాలయ చైర్మన్ ను నిర్మల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సోదరులు సంఘ సభ్యులు ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రీధర్ రాకేష్ రమణ కోటగిరి గోపి మేడారం ప్రదీప్ ముప్పిడి రవి జగదీష్ తదితరులు ఉన్నారు.





# నేడు మూడో విడత పల్లె పోరు

- ఎన్నికల విధుల్లో 2,410 మంది సిబ్బంది
- 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు... ఫలితాల వెల్లడి
- జిల్లాలో నాలుగు మండలాల్లో 104 సర్పంచ్, 744 వార్డు స్థానాలకు ఎన్నికలు
- 2 గ్రామ పంచాయతీలు, 186 వార్డులు ఏకగ్రీవం
- మరో రెండు పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నిక రద్దు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తుది విడత పోలింగ్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లాలో మూడో విడత బుధవారం జరిగే పంచాయతీ పోరుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లాలో తుది విడత 108 గ్రామ పంచాయతీ సర్పంచులు, 938 వార్డులు ఉండగా ఇందులో ఇప్పటికే కాగజ్‌నగర్ మండలంలోని రేగుల గూడ, చింత గూడ రెండు గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 186 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఆసిఫాబాద్ మండలంలోని రహపల్లి, చిలాటి గూడ గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఆ రెండు స్థానాల్లో నామినేషన్లు ధాఖలు కాకపోవడంతో సర్పంచ్ పదవికి ఎన్నికలు జరగటం లేదు. దీంతో బుధవారం 104 సర్పంచ్, 744 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించడానికి అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో తుది విడతగా పంచాయతీ ఎన్నికల్లో 1,22,429 మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికల్లో పారదర్శకత కోసం వీడియో కవరేజ్ ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్‌లు ప్రత్యేక బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తుది విడత పోలింగ్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్‌లోని ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి కాగజ్‌నగర్ డివిజన్‌లోని కాగజ్‌నగర్ మండలాల్లో మూడో విడతగా బుధవారం ఎన్నికలు జరిగే 104 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, 744 వార్డులకు పోలింగ్ నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసిన అధికారులు సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పర్యవేక్షణ యంత్రాంగాన్ని సంసిద్దం చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం మూడో విడత ఎన్నికల కోసం 2410 మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నారు. వీరిలో 1126 మంది పోలింగ్ అధికారులు, 1284 మంది సహయ పోలింగ్ అధికారులను నియమించారు. జిల్లాలో తుది విడతగా పంచాయతీ ఎన్నికల్లో 1,22,429 మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. తుది విడత ఎన్నికలు జరిగే 4మండలాలో బస్సులు, ప్రత్యేక వాహనాలను అధికారులు సిద్దం చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికల్లో పారదర్శకత కోసం వీడియో కవరేజ్ ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక, అతిసమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు. 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఆ తరువాత అధికారులు ఫలితాలను వెల్లడించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**మూడో విడత బరిలో 377 సర్పంచ్, 2098 వార్డు అభ్యర్థులు**

జిల్లాలో తుది విడతగా ఎన్నికలు 108 గ్రామ పంచాయతీ సర్పంచులు, 938 వార్డులు ఉండగా ఇందులో ఇప్పటికే రెండు గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 186 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.ఆసిఫాబాద్ మండలంలోని రహపల్లి, చిలాటి గూడ గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఆ రెండు స్థానాల్లో నామినేషన్లు ధాఖలు కాకపోవడంతో సర్పంచ్ పదవికి ఎన్నికలు జరగటం లేదు.అలాగే ఎనిమిది వార్డు స్థానాలకు నామినేషన్లు ధాఖలు కాలేదు. దీంతో 104 సర్పంచ్, 744 వార్డు స్థానాల్లో బరిలో ఉన్నారు.జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్‌లోని ఆసిఫాబాద్ , రెబ్బెన , తిర్యాణి కాగజ్‌నగర్ డివిజన్‌లోని కాగజ్‌నగర్ మండలాలోని 104 గ్రామ పంచాయతీ పదవులకు 377 మంది అభ్యర్థులు, 744 వార్డులకు 2098 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**బందో బస్తులో 795 మంది పోలీసు సిబ్బంది...**

తుది విడత పంచాయతీలకు జరిగే ఎన్నికల సందర్భంగా 795 మంది పోలీసు సిబ్బంది బందో బస్తులో పాల్గొనున్నారు. ఇందులో ఎస్పీ, డీఎస్పీలతో పాటు సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ళు , హెూంగార్డులు, ప్రత్యేక పోలీసు బలగాలు మొత్తం 611 మంది, 184 ఇతరశాఖల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద విధులను నిర్వహించనున్నారు. ఆసిఫాబాద్ మండలంలోని అయా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం మంండలంలోని 236 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పీవోలు 270, ఏపీవోలు 294 మంది, ఏడు రూట్లకు ఏడుగురు జోనల్ అదికారులను నియమిం చారు.. మండల పరిషత్ కార్యాలయ అవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ డేవిడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ రియాజ్‌ఆలీ, టీఓటీ ఊశన్నలు అయా పోలింగ్ కేంద్రాల పీవోలకు ఎన్నికల సామాగ్రిని అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు అందించారు. అనంతరం ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో అయా పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలకు గాను రహపల్లి, చిలాటిగూడ పంచాయతీలలో రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో అక్కడ నామినేషన్లు దాఖలు కాలేదు. 25 గ్రామ పంచాయతీలలో 82 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే 236 వార్డులకు గాను 38 ఏకగ్రీవం కాగా 198 వార్డులకు 547 మంది బరిలో ఉన్నారు. మండలంలో 30,315 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 15,039 మంది, మహిళలు 15,276 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. రెబ్బెన మండలంలో మూడవ వడత సర్పంచ్ ఎన్నికలకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగింది. బుదవారం జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు మంగళవారం మండల కేంద్రంలోని కేకే గార్డెన్‌లో సిబ్బందికి విధులను కేటాయించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ లోకేశ్వర్‌రావు మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామ పంచాయతీ, 214 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వమించడం జరుగుతుందని అందుకు గాను ఆరు రూటలను ఏర్పాటు చేసి 214 మంది పోలింగ్ ఆఫీసర్లను, 242 అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లను 24 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ ఉమర్ హుస్సేన్, తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు. తిర్యాణి మండలంలోని 29 గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల మండల సహయ అధికారి, ఎంపీడీఓలు వేముల మల్లేష్ తెలిపారు. మండలంలో 222 పోలింగ్ కేంద్రాలు, ఆరు జోనుల, ఆరు రూట్లు, 29 మంది రిటర్నింగ్ అధికారులతో పాటు పోలింగ్, అదికారులు, ఓపీఓలు, పోలింగ్ అదికారులు, స్టేజ్-2 ఆర్‌ఓలను నియమించమన్నారు. కాగా మండలంలో జరుగున్న మూడో విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. మండల సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో పర్యవేక్షిస్తూ ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇస్తూ ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు మోహన్‌రెడ్డి
- గ్రామాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది
- పోలింగ్‌కు భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు




**చెన్నూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

నేడు జరిగే మూడవ విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు మోహన్ రెడ్డి సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. మం డలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 238 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 238 మంది పీవోలు, 238 ఓపీవోలను ని యమించారు. పోలింగ్ కేంద్రాలను మూడు జోన్‌లుగా విభజిం చగా ఆరు రూట్‌లను ఏర్పాటు చేశారు. 5 సమస్యాత్మక కేంద్రా లుగా గుర్తించారు. 5 వెబ్ కాస్టింగ్‌లను ఏర్పాటు చేశారు. పో లింగ్ అదికారులను పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి 14 వాహనాలను ఏర్పాటు చేశారు. తుది విడుత ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం కానుండగా, అదే రోజు ఫలితాలు వెల్లడించి, విజేతలను ప్రకటించనున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి పోలింగ్ బూత్‌లకు చేరవేశారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అంజద్, ఏసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ప్రత్యేకాధికారి

**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తానూర్ మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో బుధువారం జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులు మంగళ వారం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలించారు. స్థానిక జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఎంపీడీఓ శ్రీధర్, తహసిల్దార్ మహేందర్ నాథ్, అధికారుల సమక్షంలో పంచాయతీల వారీగా ఆర్‌ఓలు 29 పిఓలు 248 ఏపిఓ,266, అబ్జర్వర్లు 10, రూట్ ఆఫీసర్లు 7, జోనల్ అధికారులు 2, ఎన్నికల అధికారులకు కేటాయించిన రూట్లు ప్రకారం ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. డిస్ట్రిబ్యూషన్స్ కేంద్రం వద్ద రాష్ట్ర ఎన్నికల పరిశీలిన అధికారిని అయిషా మస్రాత్ ఖాన్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించి, ఎన్నికల అధికారులకు, పలు సలహాలు సూచనలు అందించారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటు వేసేందుకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ బీఆర్ఎస్‌లో చేరిక

**ఖానాపూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలం రాజుర గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం రవీందర్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంగ్ కేటీఆర్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరపున ఆయన పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

## శాంతియుత ఎన్నికలే లక్ష్యం

### మంచిర్యాల డీసీపీ భాస్కర్

**జైపూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

శాంతియుత ఎన్నికల లక్ష్యంగా సిబ్బంది విధులు నిర్వర్తించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ బూత్‌లలో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్‌చార్జీలు, క్యూఆర్‌టీ, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివ రించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియామవళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే



చర్యలు తీసుకోవా లన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు రాజకీయ కార్యకర్తల ఒత్తిడి, ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనుమానస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలన్నారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ నవీన్ కుమార్, శ్రీరాంపూర్ సీఐ శ్రీలత, ఎస్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.ర

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడవద్దు

## కొత్త సర్పంచ్‌లకు కేటీఆర్ భరోసా

**ఖానాపూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడవద్దు...**

"కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి వాళ్ల అబ్బ సొత్తు కాదు.. వాళ్ల అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్‌లో పెట్టండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్ లకు ఏం ఇస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడం లేదని, ప్రజల సొమ్ములకు ధర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన



రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. "కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఇందుకోసం జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిభిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠ ధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా?" అని ఎద్దేవా చేశారు.

**మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే...**

సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్‌నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసి, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య, మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్, ఖానాపూర్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మా గ్రామంలో మద్యం బంద్

**బెజ్జూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలం తలాయి గ్రామంలో మంగళవారం మద్యం బంద్ చేసేందుకు యువత శ్రీకారం చుట్టారు. గ్రామంలో నాటు సారా, గుడుంబా, మద్యం అమ్మకాలు నిషేధం చేపట్టాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామంలో గుడుంబా వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని, మద్యపానం నిషేధం చేయాలని, నూతన సర్పంచ్ సడమేక సాయికిరణ్‌కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తులు ప్రతిజ్ఞ నిర్వహించారు.

## బీజేపీలో చేరిన చిద్దరి సర్పంచ్



**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలం చిద్దరి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థి మరుసుకుల కేశవ్, మంగళవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాయల్ శరత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్




**బేల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బేల మండలం కొబ్బాయి సర్పంచ్‌గా గెలిచిన స్వతంత్ర అభ్యర్థి టేకం సత్యపాల్, పలువురు గ్రామస్తులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్యపాల్‌ను శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానాజీ, లోక ప్రవీణ్ రెడ్డి, కొండూరి రవి పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం మానుకోండి

**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిపై మాజీ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకుందని, అయినప్పటికీ బీజేపీ అత్యధికంగా 80 స్థానాలు గెలుచుకుందని మహేశ్వర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీహరి రావు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు వాస్తవాలుతెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.



## గెలిచిన సర్పంచ్‌ను పార్టీలోకి తీసుకోవద్దు

**తాండూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తాండూర్ మండలం మాదారం 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్‌గా గెలిచిన సర్పంచ్ చందనాల రవి కుమార్‌ను పార్టీలోకి తీసుకుంటే గాంధీ భవన్‌ను ముట్టడిస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్పంచ్ మద్దతుదారుడిగా పోటీ చేసి ఓడిన పుట్ట శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాదారీ రత్నాకర్ రావు తదితరులు సమావేశమయ్యారు. నూతన సర్పంచ్ మండలంలోని ఒక నాయకుడి ద్వారా కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సర్పంచ్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించవద్దని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరా



రు. కార్యకర్తల మాట వినకుండా ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తే వందల సంఖ్యలో గాంధీ భవన్ ముట్టడిస్తామని, అవసరమైతే ఆత్మహత్యకు సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ గొర్లపల్లి కమలాకర్,జాడి చంద్రకళ (తిరుపతి), పుల్లవేణి సాయి కుమార్, మాజీ ఉప సర్పంచ్ రాజ శేఖర్, మాజీ వార్డు మెంబర్ దొంతరవేణి రామచందర్, దర్శనాల సంతోష్, కొండగోర్ల అంజి, గొర్లపల్లి సురేష్ పాల్గొన్నారు.



## నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్, పెంబి, కడెం, దాస్తురాబాద్, జన్నారం, ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.


## నేడు జిల్లాలో పత్తి కొనుగోలు బంద్

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మూడవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 17న ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారి గజానంద్ మంగళవారం తెలిపారు. ఈ నెల 18న కొనుగోలు యధావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

**ఇంద్రవెల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం బంద్...**

నేడు ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో విక్రయాలు జరుగవని పిఏసీఎస్ సీఈవో సునీల్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు



కొనుగోలు కేంద్రంను మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున మొక్కజొన్న రైతులు ఈ విషయాన్ని గమనించి మార్కెట్ యార్డ్‌కు పంటను తీసుకొని రావద్దని సూచించారు.

## సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సంస్థ పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో కార్మిక సంఘాలు ఏకతాటిపై ఉద్యమించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. అత్యంత లాభం జరిగే మణుగూరు ఓసీ 2 గని విస్తరణను వేలంపాటలో సింగరేణి దక్కించుకోవాలంటే ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, అధికారులు ఒత్తిడి తీసుకురావాలని కోరారు.





# షారుఖ్ సినిమాలో తారక్

బాలీవుడ్ నుంచి ఒక క్రేజీ వార్త బయటకు వచ్చింది. బాలీవుడ్ అగ్రశ్రేణి కథానాయకుడు షారుఖ్ ఖాన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ మెగా మల్టీస్టారర్‌ను యష్ రాజ్ ఫిల్మ్స్ అధినేత ఆదిత్య చోప్రా ప్రతిష్ఠాత్మకంగా ప్లాన్ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వై.ఆర్.ఎఫ్. ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్న 'స్పై యూనివర్స్' లోని తదుపరి భారీ చిత్రం 'పఠాన్ 2' లో ఎన్టీఆర్ ఒక ముఖ్యపాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. 'పఠాన్' (షారుఖ్ ఖాన్) పాత్రను మరింత శక్తివంతంగా చేసేందుకు, కథను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఎన్టీఆర్‌ను సంప్రదించినట్లు సమాచారం. అలాగే ఈ చిత్రంలో ఎన్టీఆర్ పోషించే పాత్రపై ఇండస్ట్రీలో భిన్నమైన చర్చ నడుస్తోంది. ఇది కేవలం పఠాన్ పాత్రకు సమాంతర ప్రధాన పాత్ర గా ఉంటుందా, లేక స్పై యూనివర్స్‌లోనే అత్యంత శక్తివంతమైన ప్రతినాయకుడిగా ఉంటుందా అనేది ఉత్కంఠగా మారింది. జూనియర్ ఎన్టీఆర్ ఇప్పటికే హృతిక్ రోషన్‌తో కలిసి ఇదే స్పై యూనివర్స్‌లో 'వార్ 2' చిత్రంలో నటించి మంచి మార్కులు తెచ్చుకున్నాడు. దీంతో 'పఠాన్ 2'లో కూడా భాగం అయితే ఈ చిత్రం మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. షారుఖ్ ఖాన్ ప్రస్తుతం కమిటయిన 'కింగ్' సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


# నేను పెళ్లి చేసుకోలేదు..

టాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్లలో ఒకరిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మెహ్రీన్ ఫిర్జాదా మరోసారి వార్తల్లో నిలిచింది. 'కృష్ణగాడి వీర ప్రేమగాథ' సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైన ఈ భామ, తొలి సినిమాతోనే సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత 'మహానుభావుడు', 'రాజా ది గ్రేట్', 'F2', 'F3' వంటి హిట్ సినిమాలతో టాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకుంది. అయితే వరుస ఫ్లాపులు రావడంతో మెహ్రీన్ క్రేజ్ ఒక్కసారిగా తగ్గిపోయింది. అదే సమయంలో రష్మిక మందన్న, పూజా హెగ్డే వంటి హీరోయిన్ల ఎంట్రీతో అవకాశాలు మరింత తగ్గాయి. దీంతో కొంతకాలంగా మెహ్రీన్ సినిమాలకు దూరంగా ఉంటోంది. ఒక దశలో తన కెరీర్ గురించి సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియోను కూడా షేర్ చేసి చర్చకు దారితీసింది. గతంలో భవ్య బిష్ణోయ్ అనే వ్యక్తితో మెహ్రీన్ ప్రేమాయణం సాగించిన విషయం తెలిసిందే. నిశ్చితార్థం వరకు వెళ్లిన ఈ బంధం సడన్‌గా ముగియడంతో అప్పట్లో పెద్ద షాక్‌నే ఇచ్చింది. అనంతరం మెగా హీరో సాయి ధరమ్ తేజ్‌తో ప్రేమలో ఉందన్న వార్తలు కూడా వచ్చాయి. కానీ అవన్నీ పుకార్లేనని తేలిపోయాయి. ఇక ఆ మధ్య ఓ పెయింటింగ్ ఫొటోను షేర్ చేస్తూ, ఇది కేవలం కళ కాదు... ఇది మనమే. మనం జీవించిన, ప్రేమించిన, కలిసి ఉన్న ప్రతి క్షణాన్ని ఇది నిలుపుకుంటుంది అంటూ భావోద్వేగ క్యాప్షన్ జత చేసింది. ఆ పెయింటింగ్‌ను @artbysehgal రూపొందించాడని పేర్కొంది. ఈ పోస్ట్‌తో మెహ్రీన్ , సెగల్ రిలేషన్‌లో ఉన్నారా? అన్న సందేహాలు మొదలయ్యాయి. కామెంట్ సెక్షన్‌లో కంగ్రాట్స్ అంటూ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే తన పెళ్లి గురించి పలు రూమర్స్ వస్తున్న నేపథ్యంలో మెహ్రీన్ క్లారిటీ ఇచ్చింది. ఓ వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు రాస్తున్నారు. అసలు అతడితో నాకు ఎలాంటి పరిచయం లేదు, వివాహం కూడా చేసుకోలేదు. నేను పెళ్లి చేసుకోవాలని అనుకున్నప్పుడు తప్పక చెబుతా, నన్ను నమ్మండి అని మెహ్రీన్ క్లారిటీ ఇచ్చింది.

# సుజీత్‌కు OG సర్‌ప్రైజ్



ఓజీ' దర్శకుడు సుజీత్‌కు పవన్ కల్యాణ్ అదిరిపోయే బహుమతి ఇచ్చారు. ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారును కానుకగా అందజేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ సుజీత్ ఆనందం వ్యక్తంచేశారు. "బాల్యం నుంచి పవన్ అభిమానిని అయిన నేను ఇప్పుడు ఆయన్నుంచి గిఫ్ట్ అందుకున్నా. నాకు మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. నా ఓజీ పవన్ కల్యాణ్ ప్రేమ, ప్రోత్సాహం మరువలేనివి. ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటా" అని పేర్కొన్నారు. ఈ కారు ధర రూ.కోటికి పైగానే ఉంటుందని తెలుస్తోంది. పవన్‌తో దిగిన ఫొటోలను సుజీత్ పంచుకున్నారు. ప్రస్తుతం ఇవి నెట్టింట వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పవన్ కొత్త లుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కొత్త సినిమా కోసమే పవన్ హెయిర్‌స్టైల్ మార్చారని సమాచారం. 'ఓజీ'తో పవన్ సుజీత్ క్రేజీ కాంబినేషన్ అనిపించుకున్న సంగతి తెలిసిందే. కొంతకాలంగా అభిమానులు తెరపై పవన్‌ను ఎలా చూడాలనుకున్నారో అదేస్థాయిలో చూపించి మెప్పించారు సుజీత్. సెప్టెంబరులో థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. 'ఓజీ' ప్రీక్వెల్, సీక్వెల్ తెరకెక్కించే ఆలోచన ఉన్నట్లు సుజీత్ ఓ సందర్భంలో తెలిపారు. 'ఓజీ' విడుదలకు ముందే నాని హీరోగా ఓ సినిమాని ప్రకటించిన సుజీత్.. ప్రస్తుతం ఆ మూవీ పనులతో బిజీగా ఉన్నారు. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో మరోసారి ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు పవన్ కల్యాణ్. మరో మూవీ కోసమే ఆయన లుక్ మార్చినట్లు తెలిసింది.



# 'రౌడీ జనార్దన్' టీజర్ రెడీ!

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్దన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.





# వాళ్లని చూస్తుంటే భయమేస్తుంది

స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ పేరు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల ఆమె పేరుతో తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు పెరుగుతుండటంపై రకుల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కొద్ది రోజుల క్రితం ఆమె వాట్సాప్ నెంబర్ ఇదేనంటూ కొందరు కేటుగాళ్లు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో రకుల్ షాక్‌కు గురైంది. వెంటనే ఆ వార్తల్లో నిజం లేదని ఆమె స్పష్టత ఇచ్చినా.. ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగడం ఆందోళన కలిగిస్తోందని చెప్పింది. తాజాగా, ఓ వ్యక్తి రకుల్ శరీర మార్పులకు కారణం ప్లాస్టిక్ సర్జరీ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం మరో వివాదానికి దారితీసింది.ఆమె సన్నబడటానికి సర్జరీ చేయించుకుందని చెబుతూ.. ఓ డాక్టర్ వీడియోను షేర్ చేసి ప్రచారం చేశాడు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అవడంతో నెటిజన్ల మధ్య చర్చ మొదలైంది. అయితే ఇందులో ఎలాంటి నిజం లేదని రకుల్ ఖండించింది. ఈ విషయంపై స్పందించిన రకుల్ ప్రీత్‌సింగ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన ఆవేదనను వ్యక్తం చేసింది. "వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు ప్రజలను తప్పుడు సమాచారంతో తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వారిని చూస్తుంటే నిజంగానే నాకు భయంగా ఉంది. నేను ఆయుర్వేదం లాంటి పురాతన పద్ధతులను కూడా నమ్ముతాను.అదే సమయంలో ఆధునిక వైద్య శాస్త్రానికీ గౌరవం ఇస్తాను. ఎవరైనా సర్జరీ చేయించుకుంటే అది వారి వ్యక్తిగత విషయం.. దానిపై నేను ఎవరినీ తప్పుపట్టను. కానీ నా గురించి అబద్ధాలు ప్రచారం చేయడం మాత్రం అసహ్యంగా ఉంది. కష్టపడి వ్యాయామం చేసినా బరువు తగ్గొచ్చనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడండి. గాయ్స్.. ఇలాంటి వారితో చాలా జాగ్రత్తగా ఉండండి" అంటూ అభిమానులకు హెచ్చరిక చేసింది. తనపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి వీడియోను కూడా ఆమె పోస్ట్‌కు జత చేయడంతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారింది.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని, సామగ్రిని భారీ పోలీస్ బందోబస్తు నడుమ తరలించారు. ముఖ్యంగా, తాజాగా ఆసి ఫాబాద్ జిల్లా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు గుర్తించిన నేపథ్యంలో అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. నిర్మల్ జిల్లాలో ముధోల్, బైంసా, బాసర, కుభీర్, తానూరు మండలాల్లో 124పంచాయతీలకు ఎన్నికలు జరుగుతుండగా, 386 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచనలు చేశారు. బోథ్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్నికలు జరగనుండగా, పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ చివరి విడత ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంది. డిసెంబర్ 20న పంచాయతీల తొలి సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

# తుది సమరానికి రెడీ

# ఫైనల్ ఫైట్..!





- నేడే ఆఖరి పోరాటం
- మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- మండల కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ
- బ్యాలెట్ బాక్సులు, సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల ప్రత్యేక నిఘా
- వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పరిశీలన
- తెల్లవారితే పోలింగ్
- ఓటర్లకు ప్రలోభాలు
- ఓటర్లకు నగదు, మద్యం, చికెన్ పంపిణీ
- కుమ్రంభీం జిల్లాలో భద్రత కట్టుదిట్టం
- నేటితో ముగియనున్న 'పంచాయతీ' పోరు
- 20న సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తుది పల్లె పోరుకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగియగా, 3వ విడత ఎన్నికలను సైతం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. తలమడుగు, బజారత్నూర్, గుడిహత్నూర్, సోనాల, బోథ్, నేరేడిగొండ మండలాల్లో చివరి విడత ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం ఆయా మండలాల వారీగా ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఎన్నికల అధికారులు, సిబ్బంది సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించగా... అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టాగా, సాయంత్రం వరకు ఫలితాలను వెలువడనున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు ప్రధాన రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. జిల్లాలో మూడో విడతలో 151 పంచాయతీలకు, 1,220 వార్డు సభ్యులకు గాను పోలింగ్ జరగనుంది. కాగా మూడో విడత ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలి రెండు విడతల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరగగా.. చివరి విడతలోనూ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు మండలాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించి, ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. మరోవైపు ఎన్నికల ప్రశాంతత కోసం పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. పోలింగ్ కేం ద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే 6 మండలాలలో 37 క్లస్టర్లు, 25 రూట్‌లతో, 151 గ్రామాలలో 204 పోలింగ్ లొకేషన్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

**సరిహద్దు గ్రామాలపై పోలీసుల నిఘా...**

కుభీర్, తాండూరు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల పరిశీల కురాలు అయేషా ముస్రత్ కణం తెలిపారు ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. తానూర్ కుబీర్ మండలాలు మహారాష్ట్రకు సరిహద్దులో ఉండడంతో ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కుభీర్ మండలంలో 42 తాండూరు మండలంలో 32 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి అని ఉదయం ఏడు గంటల నుంచి ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహించి తర్వాత ఫలితాలను ప్రకటిస్తామన్నారు విధులుండగా మండల కేంద్రాల నుంచి ఎన్నికల సిబ్బంది మంగళవారం ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాగర్ రెడ్డి అధికారులు ఉన్నారు.

**ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...**

నిర్మల్ జిల్లాలో తుది దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికి రెండు విడుదలుగా గ్రామపంచాయతీ ఎన్నికలను సక్సెస్ చేసిన జిల్లా యంత్రాంగం మూడో విడత ఎన్నికలను కూడా సమర్థవంతంగా నిర్వహించి ఫలితాలను ప్రకటించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటును పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. ముధోల్ నియోజకవర్గం నియోజకవర్గంలోని 133 జిపి లగ్గాను 9 జీపీలు ఏకగ్రీవంగా 124 జీపీలకు ఎన్నికలు జరగనున్నాయి. వాడల్లో 11 26 జీపీలకు గాను 33 వార్డులు ఏకగ్రీవం కా గా 793 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. భైంసా డివిజన్లోని బైంసాలో 30 జీపీలు ముధోల్‌లో 19 జీపీలు తానూరులో 32 జీపీలు బాసరలో పది జీపీలు కుబీర్‌లో 42 జీపీలకుఎన్నికలు జరగ నున్నాయి అయితే ఈ ఎన్నికలన్నీ మహారాష్ట్ర సరిహద్దులో ఉండడంతో జిల్లా పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ వశిష్టమైన ఏర్పాటలు పూర్తిచేసింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించి రెండు గంటల తర్వాత కోట్ల లెక్కింపును ప్రారంభించి జిపి ల ఆధ్వర్యంలో ఎన్నికల ఫలితాలను వెల్లడించారు. ముధోల్ నియోజకవర్గంలో కీలకంగా ఉన్న బాసర, కుబీర్, తానూర్ మండలాల్లో ఎన్నికలు జరగడంతో ఫలితాలపై తీవ్రత ఉత్కంఠ నెలకొంది. మొత్తం ఓటర్లు 1,50,593 ఉండగా అందులో 73,085 పురుషులు 77,502 స్త్రీ ఓటర్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు

**గ్రామాలకు తరలిన ఎన్నికల సిబ్బంది...**

ముధోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాటు చేసిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రాల నుంచి ఎన్నికల సిబ్బంది ప్రత్యేక బస్సులు పోలింగ్ సామాగ్రిత్తో గ్రామాలకు తరలి వెళ్లారు. పిఓలు అసిస్టెంట్ పివోలు రూటు పరిశీలకులు పోలీస్ సిబ్బంది, ఇతర సిబ్బందితో గ్రామాలకు చేరుకొని ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఆధారంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటును సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీల నేతలు పార్టీ మద్దతుదారులు సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు గెలిపే లక్ష్యంగా ఆయా గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటికి తిరిగి ఓటర్లను ప్రలోభం పెట్టి తాయిలాలు ప్రకటిస్తున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకోవాలి...**

బైంసా సబ్ డివిజన్‌లోని ఆయా మండలాల్లో బుధవారం నిర్వహించి గ్రామపంచా యతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినించుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఓటర్లు ఏదేని గుర్తింపు కార్డుతో ఎన్నికల పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వేసుకోవాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని దివ్యాంగులకు సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**పూర్తి స్థాయిలో ఏర్పాట్లు..**

సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తుది విడత ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల యం త్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తుది విడతలో ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్నగర్ మండలాల పరిధిలోని 108 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు 2 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 2 పంచాయతీలలో నామినేషన్లు దాఖలు కాలేదు దీంతో 104 సర్పంచ్ స్థానాలకు, 938 వార్డు సభ్యుల స్థానాలకు 186 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 8 స్థానాలకు నామినేషన్లు దాఖలుకాకపోవడంతో 744 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3వ విడత ఎన్నికల్లో 61,252 మంది పురుషులు, 61,141 మంది మహిళలు, 6 మంది ఇతరులు కలిపి మొత్తం 1,22,429 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 1,079 మంది పోలింగ్ అధికారులు, 1,241 మంది ఇతర సిబ్బందికి విధులు కేటాయించారు. నాలుగు మండలాల్లో ఎన్నిక లు ప్రశాంతంగా జరిగేందుకు 27 మంది జోనల్ అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు..

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో...**

జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ డేవిడ్ ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3వ విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు .మొదటి, రెండో విడతల మాదిరిగానే తుది విడత ఎన్నికలు కూడా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహిం చాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆధ్వర్యంలో ఎన్నికల నేపథ్యంలో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతుంది.

**అధికారుల సమన్వయంతో పనిచేయాలి**
**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న మూడవ విడత ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించామని, ఈ క్రమంలో మూడవ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ నెల 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడుతున్నామని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందన్నారు. మూడవ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్‌లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకుగాను 1,905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం, సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52,810 మంది పురుషులు, 54, 075 మంది మహిళలు, నలుగురు ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించామన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకో వాలని తెలిపారు.

**శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు...**

ముధోల్ నియోజకవర్గం బుధవా రం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్మించుకునేందుకు బైంసా ఎస్పీ రాజేష్ మీనా ఆదరణ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని గెలుపొందిన అభ్యర్థులు ర్యాలీలు తీసుకోవద్దని సూచించారు.

# బలరామ్ నాయక్ భావోద్వేగం

- సింగరేణితో 7ఏళ్ల బంధానికి ప్రేమ పూర్వక వీడ్కోలు
- సింగరేణీయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులు, సూపర్ వైజర్లు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.. ఏడేళ్లుగా ఉన్న అనుబంధానికి, మీరు చూపిన ఆప్యాయతాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు తీసుకుంటున్నానని సింగరేణి మాజీ సీఎండీ బలరామ్ నాయక్ భావోద్వేగంగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన మాటాల్లోనే... 37 వసంతాల సింగరేణి ప్రస్థానంలో లక్షలాది మంది కార్మికులు సింగరేణి తల్లి సేవలో తరించారు. మన సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలపడానికి సర్వస్వాన్ని ధారపోశారు. శ్రమ శక్తితో సిరులను పండించారు. వెలుగులు నింపారు. అలా తెలంగాణకు మణిమకుటంగా వెలుగొందుతున్న సింగరేణి కి సేవలు అందించే మహద్భాగ్యం లభించడం నా జీవితంలో ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఏడేళ్ల పాటు ఈ సింగరేణి తల్లి సేవలో విభిన్న హెూదాల్లో సేవలు అందించే అదృష్టం నన్ను వరించింది. మీ అందరి ఆదరాభిమానాల వల్లే నా బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తూ వస్తున్నానని ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సింగరేణి సంస్థలో నా కన్నా ముందు అనేక మంది సమర్థులైన అధికారులు బాధ్యతలు నిర్వర్తించారు. నేను సింగరేణి సంస్థలో అడుగు పెట్టిన నాటి నుంచి కంపెనీ ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి, కార్మిక సంక్షేమం పెంచడానికి మీతో మమేకమై అనేక కార్యక్రమాలు చేపట్టాను. ముఖ్యంగా 13 దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తి సంస్థగానే ఉన్న మన సింగరేణిని ఇతర వ్యాపార రంగాల్లోకి అడుగు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నా శక్తివంచన లేకుండా అనుక్షణం కృషి చేశాను. ఫలితంగా నేడు సింగరేణి ఒక జాతీయ సంస్థగా, అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతోంది. ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించడం, రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడం, కర్ణాటకలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్‌లు దక్కించుకోవడం లాంటి ఎన్నో చారిత్రక



విజయాల్లో నేనూ మీలో ఒకడిగా ఉండటం నాకు గొప్ప సంతృప్తిని మిగిల్చింది. రానున్న రోజుల్లో ప్రపంచంలోని ఐదారు దేశాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించబోతుందని సగర్వంగా తెలియజేస్తున్నాను. అప్పటికి నేను కొనసాగకపోయినప్పటికీ సింగరేణి విజయాలను బయట నుంచే చూసి సంతోషిస్తానని, మీ విజయం ఎప్పటికీ నా విజయంగానే భావిస్తానని తెలియపరుస్తున్నాను. ప్రస్తుతం ప్రపంచంలో బొగ్గుకు డిమాండ్ తగ్గుతోంది. దేశంలోనూ బొగ్గు రంగంలో తీవ్ర పోటీ నెలకొంది. కాబట్టే వస్తున్న మార్పులను గమనించి పునరుత్పాదక ఇంధన రంగంలోకి సింగరేణిని తీసుకెళ్ల డానికి ప్రణాళికలు రూపొందించాను. 5 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు పలు పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాం. అలాగే సింగరేణి భవిష్యత్‌కు దిశా నిర్దేశంగా ఉండేలా విజన్ డాక్యుమెంట్ 2030-2047ను రూపొందించాం. ఇంతే కాకుండా కీలక ఖనిజ రంగం ప్రాధాన్యతను గుర్తించి సింగరేణికి మైనింగ్‌లో ఉన్న అపార సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకొని కీలక ఖనిజ రంగంలోనూ సింగరేణి విస్తరణకు గత రెండేళ్లుగా కృషి చేసిన విషయం మీకు తెలిసిందే. రానున్న రోజుల్లో మరిన్ని రాష్ట్రాల్లోనూ, అలాగే విదేశాల్లోనూ కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి అగ్రభాగాన నిలిచి రాష్ట్ర పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేస్తుందన్న బలమైన విశ్వాసం, నమ్మకం నాకుంది. దీని కోసమే అంతర్జాతీయ విస్తరణకు బాటలు వేసేలా సింగరేణి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇవన్నీ కార్యరూపం దాల్చితే సింగరేణికి ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని, వేల మంది కార్మికుల జీవితాలకు, స్థానిక యువత ఉపాధికి బలమైన భరోసా లభిస్తుందని, లభించాలన్న తపనతోనే ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. సింగరేణిలో అడుగుపెట్టిన తర్వాత సంస్థ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన విషయాన్ని మీతో పంచుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ స్వల్ప కాలంలోనే సంస్థ టర్నోవర్ 61.7 శాతం పెరిగి 737,000 కోట్లకు, స్థూల లాభం 197 శాతం వృద్ధితో 78,456 కోట్లకు, నికర విలువ 186 శాతం పెరిగి 24,100 కోట్లకు చేరుకుంది. సంస్థ చరిత్రలోనే అత్యధిక లాభం నమోదు కావడం మనందరికీ గర్వకారణం. మీ అందరి అంకితభావం, సహకారం లేకపోతే ఈ విజయాలు సాధ్యమయ్యేవి కావని నమ్ముతూ, ఇందుకు మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సింగరేణిలో నా చిరు ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను, ఎన్నో చారిత్రక విజయాలను నమోదు చేసినప్పటికీ వాటన్నింటి కన్నా వేల మంది కార్మికుల హృదయాల్లో నాకు లభించిన స్థానమే నాకు ఎంతో విలువైనది. మరువలేనిది. ఈ కాలంలో ప్రమాదాలను గణనీయంగా తగ్గించడంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. మహిళా సాధికారత దిశలో, యువ కార్మికుల్లో ప్రేరణ నింపడంలో, వేల మంది కార్మికులు, కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడటమే నాకు మిక్కిలి సంతృప్తిని మిగిల్చింది. సింగరేణి సీఎండీగా అప్పగించిన గురుతర బాధ్యతలను నిర్వర్తించడంలో తోటి డైరెక్టర్ల సహకారం, జీఎంల కార్యదక్షత, అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమర్థత వల్లనే ఈ విజయాలు నమోదయ్యాయి. సింగరేణిలో పనిచేసే అవకాశం లభించడమే గొప్ప విషయమైతే.. అందులో సీఎండీగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గానికి, కేంద్ర బొగ్గు శాఖ మాత్యులు జి.కిషన్‌కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. సింగరేణి అభివృద్ధిని కాంక్షించి చేపట్టిన ప్రతీ కార్యక్రమం విజయవంతమవడంలో వారి సహకారాన్ని చెప్పడానికి మాటలు చాలవు. వారిచ్చిన ప్రోత్సాహంతోనే వినూత్న, విభిన్న కార్యక్రమాలతో సింగరేణి విస్తరణకు బలమైన బంగారు బాటలు వేయగలిగాను. ఈ ప్రస్థానంలో కోల్ బెల్ట్ ప్రాంత, ఇతర ప్రజాప్రతినిధుల సహకారానికి, తెలంగాణ ప్రజా ప్రతినిధుల ఆదరాభిమానాలకు ధన్యవాదాలు. ఒడిశా, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో సింగరేణి విస్తరణలో సహకారం అందించిన ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సింగరేణి అనేది ఒక గొప్ప కుటుంబమే కాదు. ఇది ఒక అద్భుతమైన పాఠశాల కూడా. ఇక్కడ నేను ఎన్నో నేర్చుకున్నాను. ఇక్కడ హెూదాల కన్నా ఒకే కుటుంబం అనే భావన ఎక్కువగా ఉంది కాబట్టి నేను అందరితో కలిసి మెలిసి సంస్థ అభివృద్ధికి నా వంతు కృషి చేశాను. నాపై ప్రేమాభిమానాలను చూపిన మీ అందరికీ జీవితాంతం రుణపడి ఉంటాను. మన సింగరేణి జాతీయ స్థాయిలోనే కాదు గ్లోబల్ సింగరేణిగా ఎదగాలన్నదే నా ఆకాంక్ష, నా కల. ఆ కల త్వరలోనే సాకారం అవుతుందని ఆశిస్తున్నాను. మన సింగరేణి అంతర్జాతీయ యవనికపై దేశ పతాకాన్ని ఎగురవేసే రోజు ఎంతో దూరంలో లేదని తెలియజేస్తూ. మీ నుండి ఆత్మీయ పూర్వక వీడ్కోలు తీసుకుంటున్నాను ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

# శ్రీలత దవాఖానలో గర్భస్థ శిశువు మృతి

- వైద్యురాలి నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన
- మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘటన



**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని శ్రీలత నర్సింగ్ హోం ప్రైవేట్ దవాఖానలో ఓ గర్భిణీ శిశువు గర్భంలోనే మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కిరాణబస్తీకి చెందిన కుమ్మరి వసంత్ పద్మలకు 20 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం బేకరి దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చాలా ఏళ్ల తరువాత పద్మ గర్భం దాల్చింది. మూడు నెలలుగా శ్రీలత నర్సింగ్ హోంలో చికిత్స తీసుకుంటూ వైద్యురాలి సూచన మేరకు మందులు వాడారు. వైద్యురాలు పద్మకు ఈ నెల 15వ తేదీ డెలివరీ డేట్ ఇవ్వడంతో అదేరోజు మధ్యాహ్నం దవాఖానలో కుటుంబ సభ్యులు పద్మను తీసు కవచ్చి అడ్మిట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత ఆరోగ్యత పరిస్థితి బాగానే ఉందని రాత్రి 9వరకు డెలివరీ చేస్తానని వైద్యురాలు చెప్పినట్లు వారు తెలిపారు. దవాఖాన నిర్వాహకులు తమ వద్ద నుంచి రూ.20వేలు కట్టించుకున్నారన్నారు. రాత్రి మరోసారి స్కానింగ్ పరీక్షలు నిర్వహించగా కడుపులో ఉన్న శిశువు గుండె చప్పుడు వినిపించకపోకపోవడంతో బయటనుంచి రేడియాలజిస్టుకు సమాచారం అందించారు. రేడియాలజిస్టు వైద్యురాలికి శిశువు మృతి చెంది చాలాసేపైందని, మీరు వారిని ఎక్కడికైనా రిఫర్ చేయండి అని చెప్పినట్లు, దీంతో తమతో పద్మ పరిస్థితి బాగోలేదని హైదరాబాద్‌కు వెళ్లాలని వైద్యురాలు వారికి సూచించినట్లు తెలిపారు. తల్లి గర్భంలోని శిశువు మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్యురాలితో రాత్రి వాగ్వాదానికి దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. వైద్యురాలి నిర్లక్ష్యం వల్లనే శిశువు మృతి చెందిందని ఆరోపిస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు జోక్యంతో పద్మ గర్భంలోని శిశువును శస్త్రచికిత్స నిర్వహించి బయటకు తీశారు. మంగళవారం ఉదయం మృతి చెందిన ఆడ శిశువుతో దవాఖాన ఎదుట మూడు గంటల పాటు బైటాయించి న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ ప్రకాశ్, పట్టణ సీఐ ప్రమోద్‌రావు బాధితులతో మాట్లాడి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా ఈ విషయమై వైద్యురాలు శ్రీలతను వివరణ కోరగా పద్మ చాలా ఏండ్ల తరువాత గర్భం దాల్చిం దని, తనకు బీపీ, షుగర్, థైరాయిడ్, అధిక బరువు సంబంధిత సమస్యలు ఉండడంతో ఎప్పటికప్పుడు మందులను వాడిపిస్తూ సరైన వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. ఈ విషయమై పట్టణ సీఐ ప్రమోద్ రావును వివరణ కోరగా బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# చదును పేరుతో మట్టి దందా?

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో చదును పేరుతో అక్రమ మట్టి దందా సాగుతోందని, కళాశాల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ అక్రమ మట్టి దందాకు తెరలేపాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. కళాశాలలో మట్టి చదును పేరుతో లారీకి రూ.2 వేల చొప్పున కాంట్రాక్టర్ అమ్ముకుంటున్నట్లు, కొన్ని రోజులుగా మట్టి దందా నడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారంపై మంగళవారం మాజీ ఎంపీటీసీ ఒడ్డె బాలరాజు, గ్రామస్తులు వైద్య కళాశాలలోకి వెళ్లి అక్రమంగా మట్టి రవాణా సాగిస్తున్న కాంట్రాక్టర్‌ను నిలదీశారు. దీంతో కాంట్రాక్టర్ ఖాతరు చేయకుండా ప్రశ్నించడానికి మీరెవరంటూ ఎదురు పడడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్థానిక రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు కనీసం దృష్టి సారించకపోవడం వల్లనే అక్రమ మార్గంలో మట్టిని అమ్ముకుంటూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా, అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారంటూ స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన పాత్రికేయులపై సదరు కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి పాల్పడడం అమానుషమని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

# కామెర్లతో యువకుడి మృతి

**తాంసి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

పచ్చకామెర్ల వ్యాధితో యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తాంసికి చెందిన ఇప్ప రిషిత్ (18) కొంతకాలంగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఆస్పత్రితో పాటు మహారాష్ట్రలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సైతం చికిత్స చేయించారు. వ్యాధి తగ్గకపోవడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

# ముగిసిన ఆర్మీ రిటైర్డ్ ఆఫీసర్ అంత్యక్రియలు

**తలమడుగు, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కుచులాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ ఉత్తంరావు (69) అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. ఆర్మీ పోస్టల్ సర్వీస్‌లో సుబేదార్ మేజర్‌గా సేవలందించి రిటైర్ అయిన ఉత్తంరావు నాగ్‌పూర్‌లో నివాసం ఉంటున్నారు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. మంగళవారం ఆర్మీ పోస్టల్ సర్వీసెస్ ఉన్నతా ధికారులు నాగపూర్‌లో సైనిక లాంఛనాలతో గౌరవ వందనం సమర్పించిన అనంతరం భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తరలించారు. గ్రామ వీధుల గుండా డప్పుచప్పుళ్లతో ఊరేగింపు నిర్వహిం చారు. మధ్యాహ్నం ఆయన కుమార్తె ప్రేరణ రావు జైదీప్‌దాస్ చితికి నిప్పంటించారు. అంత్యక్రియల్లో నల్లగొండ, ఆదిలాబాద్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మిత్రులు బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# నేడు చివరి విడత సంగ్రామం




**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

- ఉ॥7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్
- అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి
- ఐదు మండలాల్లో మొత్తం 102 పంచాయతీలు
- 98 స్థానాలకు జరుగనున్న పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికారయంత్రాంగం

తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరుగనున్నాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుంది. తుది విడత ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం కానుండగా, అదే రోజు ఫలితాలు వెల్లడించి, విజేతలను ప్రకటించనున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రి పోలింగ్ బూత్‌లకు చేరవేయగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ మంగళవారం పరిశీలించారు.

**98 సర్పంచ్, 711 వార్డు సభ్యుల స్థానాలు...**

తుది విడుత పంచాయతీ ఎన్నికలు చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో జరుగ నున్నాయి. నియోజక వర్గంలోని భీమారం, చెన్నూరు, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనుండగా ఆయా మండలాల పరిధిలో మొత్తం 102 సర్పంచ్ స్థానాలు, 868 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. భీమారం మండలంలో 11 గ్రామ పంచాయతీ (జీపీ)లు ఉండగా, చెన్నూరు మండలంలో 30 జీపీలు, జైపూరు మండలంలో 20 జీపీలు, కోటపల్లి మండలంలో 31 జీపీలు, మందమర్రి మండలంలో 10 జీపీలున్నాయి. సర్పంచ్ స్థానాలకు సంబంధించి చెన్నూరు మండలం రచ్చపల్లి, కోటపల్లి మండలం ఏసన్వాయి, లక్ష్మీపూర్, మందమర్రి మండలం శంకరపల్లి పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన నాలుగు గ్రా మాలు పోను మిగతా 98 పంచాయతీల్లో సర్పంచ్ ఎ న్నికలు జరుగనుండగా, మొత్తం 390 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అలాగే తుది విడుతలో ఐదు మం డలాల పరిధిలోని 98 పంచాయతీల పరిధిలో మొత్తం 868 వార్డు సభ్యుల స్థానాలు ఉండగా, వాటిలో భీమా రం మండలంలో మూడు వార్డులు, కోటపల్లి మండ లంలోని ఒక వార్డుకు సంబంధించి వివిధ కారణాల వల్ల నామినేషన్లు దాఖలు కాలేదు. వాటితోపాటు ఏకగ్రీవమైన భీమారం మండలంలోని 23, చెన్నూరు మండలంలోని 45, జైపూర్ మండలంలోని ఆరు, కోటపల్లి మండలంలోని 58, మందమర్రి మండలంలోని 21 వా ర్డులతో కలిపి మొత్తం 153 స్థానాలకు ఎన్నికలు జరగడం లేదు. మిగిలిన 711 వార్డులకు ఎన్నికలు జరుగనుండగా, మొత్తం 1905 మంది అభ్యర్థులు వార్డు స భ్యుల పదవుల కోసం పోటీ పడుతున్నారు.

**తుది విడుతలో 1.6 లక్షల ఓటర్లు...**

చివరి విడుతలో ఎన్నికలు జరుగనున్న చెన్నూరు నియోజకవర్గంలోని 5మండలాల్లో మొత్తం 1,06,889 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 711 వార్డులు ఉండగా, ఒక్కో వార్డుకు ఒక్కో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు.

**ప్రైవేటు పాఠశాలలు బంద్...**

తుది విడుత పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలకు అధికారులు సెలవు లు ప్రకటించారు. ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులను ఎన్నికలకు ఉపయోగించుకునే క్రమంలో చెన్నూరు నియోజకవర్గం పరిధిలోని భీమారం, చెన్నూరు, జైపూరు, కోటపల్లి, మందమర్రి మండలాలతో పాటు మంచిర్యాల, నస్పూర్ ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశా లలకు సైతం సెలవులు ప్రకటించారు. ఆయా ప్రాంతాల్లోని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు యథావిధిగా క్లాస్‌లు నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయ్యాయి. ఎన్నికలు జరిగే చెన్నూరు నియోజకవర్గంలోని పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే బాగుండేదని, మంచిర్యాల, నస్పూర్‌లలో స్కూళ్లను బంద్ చేయడం పట్ల ఈ ప్రాంతంలోని ఆయా పాఠశాలల యజమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ముగిసిన మొదటి రెండు విడుతల్లో సెలవులు ప్రకటించని యాజమాన్యాలు మూడో విడుతలో స్కూళ్లను బంద్ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.



## ఐక్యతకు మారుపేరు ఆదివాసీలు

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

పుష్యమాసం నెలవంక ప్రారంభం నుండి చివరి ముగింపు వరకు ఆదివాసీలకు చాలా పవిత్రమైన నెల. ఆ సమయంలో ఆదివాసీలు చాలా నియమ నిష్ఠలతో కలగి ఉంటూ తమ పాత ఆచార వ్యవహారాలను పాటిస్తూ తమకు ఇష్ట దైవమైన జంగుబాయి, నాగోబా, భీమన్న లాంటి దేవతల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. కొంతమంది జంగుబాయి దీక్షలు స్వీకరిస్తారు. ప్రకృతితో మమేకమై, కాలినడకన, ఎడ్లబండ్లులతో వెళ్ళి దట్టమైన అడవిలో వెలసిన దేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. పుష్యమాసం పురస్కరించుకొని మండలంలోని తుమ్మగూడ గ్రామంలో ఊరంతా కలిసి సమావేశం నిర్వహించి పాత ఆచారాలను పాటించాలని ఊరంతా ఏకతాటి పైవచ్చి నిర్ణయం తీసుకున్నారు. తుమ్మగూడ గ్రామంలో చెప్పులు, మత్తు పానీయాలను పుష్యమాసంలో నిషేధించారు. బయట వ్యక్తి గ్రామంలో ప్రవేశించాలంటే చెప్పులు ఊరు బయట వదలి రావాలి. పుష్యమాసం నెల వరకు బయట ఆహార పదార్థాలను నిషేధించారు. ఈ నెల 22 నుంచి అమలు చేస్తామని గ్రామ పటేల్ సోయం శ్రీరామ్ తెలిపారు.

## వడ్డీ వ్యాపారి రిమాండ్

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

అప్పు పేరుతో బాధితురాలి ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన యాస్మిన్ ఫిర్దోస్ అనే మహిళ తన మరిది కూతురు వివాహం కోసం హైద రాబాద్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ వద్ద గతే డాది మేలో 6 శాతం వడ్డీతో రూ.15 లక్షలు అప్పుగా తీసుకుంది. ష్యూరిటీగా మహిళ ఇం టిని తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. బాధితురాలు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ప్రజల నుంచి అధిక వడ్డీ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వడ్డీ వ్యాపారులు ఇంటి స్థలాలు రాసుకుంటే పోలీసులను సంప్రదించాలని సీఐ సూచించారు.

## పెద్ద పులి సంచారం

**నస్పూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

నస్పూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల, ఆర్కే-5 కాలనీ, సీసీసీ ముక్కిడి పోచమ్మ దేవాలయం, సంఘం మల్లయ్యపల్లి, ఎస్ఆర్పీ-3 గని పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచరిస్తోందని మంగళవారం రాత్రి స్థానిక సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆర్కే-5 కాలనీ బ్యారెక్స్, డంప్యార్డు సమీపంలో కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్కే-5 కాలనీలోని ఓ ప్రార్థన మందిరంలోని మైకు ద్వారా ప్రకటించారు. అధికారులు సైతం స్థానికులు అప్రమత్తంగా ఉండా లంటూ సూచించారు. కాగా ఇటీవల ఆర్కే-8 గని సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా స్పందించిన అటవీ అధికారులు పెద్దపులి పాదముద్రలను ధ్రువీకరించారు.



## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు



- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్
- పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్, 144 సెక్షన్ అమలు
- ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు..
- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మొదటి, రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో జిల్లా పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమైందని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. మూడవ విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 17న ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాని, కాగజ్‌నగర్ మండలాల పరిధిలో 108 సర్పంచ్ స్థానాలు, 938 వార్డు మెంబర్ స్థానాలకు నిర్వహించే ఎన్నికలకు పోలీస్ బందోబస్త్ సంసిద్ధమని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సైలెంట్ పీరియడ్ అమలు పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి, అనగా సోమవారం సాయంత్రం 5:00 గంటల నుంచి బుధవారం వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని అన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహార, నిఘా బృందాలు, ఏరియా డామినేషన్ పార్టీలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్‌తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండో విడత ఎన్నికల కోసం 611 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 184 మంది ఇతర శాఖల సిబ్బంది (ఫారెస్ట్, సింగరేణి, ఎక్సైజ్, ట్రాన్స్ కో, ఎ.సి.బి శాఖలు) మొత్తం 795 మందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని, ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా ఆ పైగా వ్యకులు గుంపులు గుమికూడరాదు. అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి ఏవిధమైన ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఎన్నికల ఫలితాలు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు, బైక్ ర్యాలీలకు, అనుమతి లేదని, మూడో విడత ఎన్నికలు పూర్తయిన అనంతరం సంబంధిత అధికారులు నిర్దేశించిన తేదీలలో మాత్రమే విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దని, ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని ఎస్పీ సూచించారు.



## వార్డు మెంబర్‌పై కేసు నమోదు

**తలమడుగు, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా డబ్బులు మద్యం పంచుతూ తలమడుగు మండల కేంద్రంలోని వార్డు మెంబర్ అల్లూరి స్వామి రెడ్డి అనుచరుడు నక్క నరసింహులు వద్ద 11వేల నగదు మద్యం లభ్యమైందని అతనిపై తలమడుగు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాధిక తెలిపారు. అదేవిధంగా మరొక సంఘటన నందు అదే వార్డు మెంబర్ పోటీదారు అల్లూరి స్వామి రెడ్డి నగదు పంచుతూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తుండగా పట్టుబడడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద 6600 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇతనిపై తలమడుగు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదుచేసి విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు. మూడవ కేసు నందు మోతెసత్యపాల్ అనే వ్యక్తి ప్రజలకు డబ్బులు పంచుతూ పట్టుబడ్డాడని, ఇతని వద్ద రూ 4430 నగదు లభ్యమైందని తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డబ్బు మద్యం బహుమతులు పంచే వారి సమాచారం ఉంటే డైల్ 100 ద్వారా తెలియజేయాలన్నారు.

# ఉపాధిహామీ.. ఖతం..!

పల్లెల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు తెచ్చిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'ను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభ సభ్యులకు అందజేయడమే కాకుండా లోక్ సభ అనుబంధ కార్యకలాపాల జాబితాలోనూ ఈ బిల్లును చేర్చింది. శీతాకాల సమావేశాల్లో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్ 2025ను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త చట్టం ద్వారా గ్రామాల్లో 125 రోజుల ఉపాధి హామీ ఇవ్వనున్నారు. వికసిత్ భారత్ 2047 లక్షానికి అనుగుణంగా గ్రామీణ అభివృద్ధికి బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రెడీ అయ్యారు. కొత్త పథకం ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గణనీయ మార్పులు రానున్నట్లు తెలుస్తోంది.

- 2005లో ఎంజీఎన్ఆర్ఈజీఏ ప్రారంభం
- మంగళం పాడేందుకు కేంద్రం సిద్ధం
- వికసిత్ భారత్ 2047లక్ష్యంగా కొత్త పథకం
- 100 నుంచి 125 రోజులకు పని దినాలు
- వలసలను తగ్గించేందుకు కీలక నిర్ణయాలు
- శీతాకాల సమావేశాల్లో లోక్ సభకు బిల్లు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

పల్లెల్లో ఉపాధి హామీ విధానంలో కీలక మార్పులకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ప్రస్తుత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు కొత్త బిల్లును ప్రభుత్వం లోక్‌సభ సభ్యులకు అందజేసింది. గ్రామీణ ఉపాధి హామీ కోసం-2005లో రూపొందించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని రద్దు చేసి.. దాని స్థానంలో 'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గర్ ఔర్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025'ను ప్రస్తుత పార్ల మెంట్ శీతాకాల సమావేశాల్లో మంగళవారం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

**గతంలో పేరు మార్పు..**

ఎంజీఎన్ఆర్ ఈజీఏ పథకం పేరును 'పూజ్య బాపు గ్రామీణ్ రోజ్ గార్ యోజన'గా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే మార్చింది. ఇక తాజాగా ఆ పథకాన్నే లేపేసేందుకు సన్నద్ధమైంది. ఈ పథకాన్ని 2005లో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. కాగా, ఇప్పుడు దీన్ని పూర్తిగా రద్దు చేసి, కొత్తగా 'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' బిల్లు, 2025ను మోడీ సర్కార్ తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా దేశంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నట్లు సమాచారం.

**125 రోజుల పని హామీ...**

2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత దేశం) జాతీయ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణాభివృద్ధి ఫ్రేమ్‌వర్క్‌ను స్థాపించడం ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. అయితే ఈ కొత్త చట్టం ప్రకారం.. గ్రామీణ కుటుంబంలో నైపుణ్యం లేని పనులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వయోజనులకు ప్రతీ ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీ లభించనుంది. (ప్రస్తుత పథకం కంటే 25 రోజులు ఎక్కువ). ఈ చట్టం ముఖ్య ఉద్దేశం "శక్తిని, వృద్ధిని, సమన్వయాన్ని, సంతృప్తిని" ప్రోత్సహించి సంపన్న మైన, సుస్థిరమైన గ్రామీణ భారతాన్ని నెలకొల్పడం. వికసిత్ భారత్ 2047 దృష్టికి అనుగుణంగా గ్రామీణ అభివృద్ధికి బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. దీనితో దేశవ్యా ప్తంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గణనీయ మార్పులు రానున్నట్లు చెబుతున్నారు. అయితే, మహాత్మా గాంధీ పేరును తొలగించడం, రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచడం వంటి అంశాలు వివాదాస్పదంగా మారాయి.



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు మోడీ సర్కార్ సిద్ధమైంది. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా.. ప్రస్తుతం 100 రోజుల పని హామీని 125 రోజులకు పెంచుతూ 'వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025'ను లోక్ సభ సభ్యులకు ప్రభుత్వం సర్క్యులేట్ చేసింది. ఈ బిల్లును ప్రవేశ పెట్టేందుకు సమయాత్తం అవుతోంది.

**కొత్త బిల్లు..**

2005లో అమలులోకి వచ్చిన ఎంజీఎన్ఆర్ఈజీఏ, గ్రామీణ కుటుంబాలకు 100 రోజుల అని స్కిల్డ్ మాన్యువల్ వర్క్‌కు హామీ ఇచ్చింది. కేంద్రం గ్రామీణ భారతదేశం మార్పు చెందిందని తాజాగా ప్రకటించింది. పేదరికం 25.7% నుంచి 4.86%కి తగ్గడం, డిజిటల్ కనెక్టివిటీ పెరగడం వల్ల ఈ చట్టం పాతబడిపోయిందని ముఖ్యంగా, ఫండ్స్ మిస్యూస్, మెషిన్ల ఉపయోగం, అటెండెన్స్ బైపాస్ వంటి సమస్యలు పరిష్కారం కావాలని ప్రభుత్వం చెబుతోంది.

**కోర్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్...**

రోడ్లు, కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు, వాటర్ సెక్యూరిటీ వాటర్ హార్వెస్టింగ్, ఫ్లడ్ డ్రైనేజ్, సాయిల్ కన్జర్వేషన్, లైవ్లీహుడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టోరేజ్, మార్కెట్లు, ప్రొడక్షన్ ఆస్తులు. కెమేట్ అడాప్టేషన్.. వాతావరణ మార్పులను తట్టుకునేపనులు ఈ బిల్లు ప్రకారం, గ్రామ పంచాయతీలు వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్స్ తయారు చేసి, పీఎం గతిశక్తి వంటి నేషనల్ స్పేషల్ సిస్టమ్స్ ఇంటిగ్రేట్ చేయాలి.

**కీలక మార్పులు..**

**ఉపాధి:** 100 నుంచి 125 రోజులకు పెరుగుతాయి. ఫండింగ్ మోడల్ డిమాండ్-బేస్డ్ నుంచి నార్మేటివ్ ఫండింగ్‌కు మార్పు. బడ్జెట్ ప్రెడిక్టబుల్‌గా ఉంటుంది, సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ మారి 60:40 కేంద్రం- రాష్ట్రాలు కాస్ట్-షేరింగ్. నార్త్ ఈస్ట్, హిమాలయన్ స్టేట్స్‌కు 90:10, యూటీలకు 100% కేంద్రం ఇస్తుంది.

**ప్లానింగ్ :** డిమాండ్-బేస్ట్‌కు బదులు హైపర్ లోకల్, స్పేషల్ ఇంటిగ్రేటెడ్ ప్లాన్స్.

**పనులు:** పొలం పనులు ఉన్న సమయంలో సీజన్‌లో 60 రోజుల వరకు పనులు చేయకూడదు వర్క్ ఇవ్వకపోతే అన్‌ఎంప్లాయిమెంట్ అలవెన్స్‌బీ బయోమెట్రిక్/ఆధార్ వెరిఫికేషన్ ఉంటుంది.

### ఉపాధి హామీ పథకం
## పేరు మార్పు ఉపసంహరించాలి



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలకు నిరసనగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న ఉదయం 10 గంటలకు ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ రైతు వేదిక సమీపంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక కార్యాల యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

*-డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ*

### ఉపాధి హామీ పథకం
## పేరు మార్పుపై కాంగ్రెస్ నిరసన



గతంలో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ, ఈ నెల 17న ఆదిలాబాద్ లోని ఎన్టీఆర్ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటలకు నిరసన ధర్నా చేపట్టనున్నట్లు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ తెలిపారు.

*-డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్*




### ఆష్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల అనిత కిషన్

**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని అష్ట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఆకుల అనిత కిషన్ వెల్లడించారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ , మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్ ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శంగా మారుస్తానని పేర్కొన్నారు. తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఇంటికి పించన్ ఇప్పిస్తానని వెల్లడించారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా సత్వరమే పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు. గోదావరి తీరాన ఉన్న ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. రైతు బీమాతో పాటు యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అధికారులతో చర్చించి అందుబాటులో ఉంచుతానని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతనన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అన్నారం బ్యారేజీలో మంత్రుల ఇసుక దందా



## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

అన్నారం బ్యారేజీలో రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇసుక దందా చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు విలువ రూ.83 వేల కోట్లయితే రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి సుందిళ్లకు నీటిని పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమే సుందిళ్ల బ్యారేజీ అని, అన్నారం బ్యారేజీని వినియోగించుకోకుండా పెద్దఎత్తున ఈ ప్రాంత ఇసుకను తరలిస్తూ మేడిగడ్డ, అన్నారంను ఇసుక కోసం ఎండబెడుతున్నారని ఆరోపించారు. చెన్నూరు ఎత్తిపోతల పథకం కోసం రూ.1,603 కోట్లతో కేసీఆర్ శంకుస్థాపన చేసి షట్‌పల్లి వద్ద పంప్ హౌజ్ పనులను ప్రారంభిస్తే నిలిపివేశారని తెలిపారు. చెన్నూరు డివిజన్, రామకృష్ణాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు, పార్క్, శ్మశాన వాటిక పనులు నిలిపివేశా రని అన్నారు. చెన్నూరులో వందపడకల ఆసుపత్రి భవనం నిలిపివేశారని, బస్ డిపోను రూ.4 కోట్లతో తెస్తే పక్కన పెట్టారని, ప్రజలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పనులు ఆపవద్దని సూచించారు. చెన్నూరు నియోజకవర్గంలో షట్‌పల్లిలో తమ పార్టీకి చెందిన నాయకుడిపై హత్యాయత్నం జరిగిందని, హత్యారాజకీయాలు సరికావని, ఇందుకు మంత్రి వివేక్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.



## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మారుస్తా

### ఆష్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల అనిత కిషన్

**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని అష్ట గ్రామాన్ని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆశీర్వాదంతో ఆదర్శ గ్రామంగా మారుస్తానని ఆ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల అనిత- కిషన్ అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తానని అన్నారు. ప్రతి గల్లీలో తాగునీటి సమస్య లేకుండా చూస్తానన్నారు. మిషన్ భగీరథ నీళ్లతో పాటు ప్రజాప్రతినిధులు అధికారుల అండతో గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని పరిష్కరిస్తానన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ముథోల్ అష్ట రోడ్డుపై మోటార్ సైకిల్ సైతం నడపడానికి ఇబ్బందిగా ఉండేదని దీని పరిష్కారానికి ఎమ్మెల్యే 4 కోట్లు మంజూరు చేసి రోడ్డు పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. అలాగే బాసర నుంచి అష్ట వరకు కనకాపూర్ నుంచి అష్ట వరకు బీటీ రోడ్డు మంజూరుకు కృషి ఎమ్మెల్యే రామారావు పటేల్ హామీ ఇచ్చారన్నారు. ఆదర్శ గ్రామంగా మారుస్తానన్నారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.



# సింగరేణి సీఎండీగా దేవరకొండ కృష్ణ భాస్కర్

## మాతృ విభాగానికి బలరామ్ నాయక్

**బెల్లంపల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
సింగరేణి ప్రస్తుత సీఎండీ బలరామ్ నాయక్ 7 సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్.బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్‌గానూ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఈ సందర్భంగా పలు ఏరియాల జీఎంలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మావోయిస్టుల కలకలం





- సిర్పూర్ (యూ) అడవుల్లో 16 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పోలీసుల అదుపులో మావో అగ్రనేతలు ■ హైదరాబాద్‌లోని డీజీపీ ఆఫీసుకు తరలింపు
- అరెస్టయిన వారిలో బర్సీదేవా, రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు
- మొబైల్ సిగ్నల్స్‌తో కనిపెట్టిన పోలీసులు ■ భారీగా ఆయుధాలు స్వాధీనం
- ఎన్నికల వేళ ఏజెన్సీ ప్రాంతంలో కలకలం ■ నక్సల్స్ అరెస్టు ప్రకటించని పోలీసులు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ఆసిఫాబాద్ జిల్లాలో మావోయిస్టులు ఆశ్రయం కోసం రావడంతో పక్కా సమాచారంతో వారిని స్పెష ల్ పార్టీ పోలీసులు, ఏఎస్పీ చిత్తరంజన్ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మొత్తం 16 మందిని అరెస్టు చేయగా.. అందులో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మరణించిన హిడ్మా స్థానంలో బర్సీదేవాకు మావోయిస్టు పార్టీ ఆ బాధ్యతలు అప్పగించింది. బర్సీదేవాతో పాటు మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు ఉన్నట్టు సమాచారం. మావోయిస్టులు అరెస్టు అయ్యారనే సమాచారంతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలుక్కిపడింది. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌లో భాగంగా మావోయిస్టుల అంతానికి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఎంతోమంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. మావోయిస్టు పార్టీలోని బడా నేతలు లొంగిపోవడంతో పాటు పోలీసు బలగాల చేతిలో హతం కావడంతో మిగతావారు తల దాచుకునేందుకు స్థావరాలను మారుస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రాణహిత నది దాటి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి ఓ దళం, ప్రవేశించి ఏజెన్సీ ప్రాంతంలో షెల్టర్ ఏర్పాటు చేసుకునేందుకు చూసినట్లు తెలుస్తున్నది. పోలీస్ నిఘా విభాగం సమాచారంతో ఎస్పీ నితికాపంత్ ఆదేశాలతో ఏఎస్పీ చిత్తారంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యు) అడవుల్లో జల్లెడ పట్టారు. సోమవారం రాత్రి మావోయిస్టు స్థావరం కనిపెట్టి, 16 మందిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అరెస్టయిన వారిలో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి చొక్కారావు ఉన్నట్టుగా తెలుస్తున్నది. 9 మంది మహిళలు ఉండగా, ఏడుగురు పురుషులు ఉన్నట్లు తెలిసింది. అందులో నలుగురు డీసీఎం సభ్యులు ఉన్నట్లు సమాచారం. వారి నుంచి ఏకే 47, 2 పిస్టళ్లతో పాటు మందు పాతరకు సంబంధించిన సామగ్రి లభ్యమైనట్లు తెలిసింది. పట్టుపడ్డ వారిని హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి తరలించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ.. మావోలను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించలేదు.

**34 మంది మావోయిస్టుల లొంగుబాటు...**
ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని అమలు చేస్తున్న పునరావాస పథకం 'నియాద్ నెల్లా నార్' సత్ఫలితాలు ఇస్తున్నది. దీనిలో భాగంగా మంగళవారం ఏకంగా 34 మంది మావోయిస్టు దళ సభ్యులు బీజాపూర్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏడుగురు మహిళలు కాగా, మిగతా వారు పురుషులు. వీరు మావోయిస్టు పార్టీలో డీవీసీఎం, పీఎల్‌జీఏ కంపెనీ సభ్యులు, ఏఎంసీ, ప్లాటూన్ సభ్యులు, మిలిషియా ప్లాటూన్ కమాండర్లుగా పనిచేశారు. లొంగిపోయిన వారికి పోలీసులు తక్షణ ఆర్థికసాయంగా రూ.50,000 చొప్పున అందజేశారు. వారంతా గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు సహాయ సహకారాలు అందిస్తామని పోలీసులు భరోసానిచ్చారు. దక్షిణ బస్తర్ ప్రాంతంలో శాంతి నెలకొల్పడమే తమ లక్ష్యమని, మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు.



## సమస్యాత్మక పోలింగ్
# కేంద్రాలపై ప్రత్యేక నిఘా

**ఆసిఫాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో తుది విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో ప్రత్యేక నిఘా పెట్టినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే తిర్యాణీ. సిర్పూర్ యూ మండలాలకు వెళ్లే మార్గంలో బాంబు. డాగ్ స్క్వాడ్ బృందాలతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని.. రూట్ మొబైల్ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలను కోరారు.

# హైకోర్టు ఆర్డర్‌ను వెంటనే అమలు చేస్తాం.. సీసీఐ సంస్థ ఛైర్మన్ హామీ

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సాహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీ ఎంప్లాయిస్ విషయంలో హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను వెంటనే అమలు చేస్తానని సీసీఐ సంస్థ ఛైర్మన్ సంజయ్ భాంగ్రా హామీ ఇచ్చారు. సీసీఐ ఎంప్లా యీస్‌కు వి.ఎస్.ఎస్ బెనిఫిట్స్, పెండింగ్ అమౌంట్ తొందరగా చెల్లించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ నేతృత్వంలో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.విలాస్, నిరంజన్ రావు మంగళవారం ఢిల్లీలో ఆసంస్థ ఛైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఎంప్లాయీస్ విషయంలో కోర్టు ఆర్డర్‌ను వెంటనే అమలు చేసి, సమస్యలు పరిష్కరి స్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారని వారు పేర్కొ న్నారు. ఆదిలాబాద్‌లో సంస్థ ప్రతినిధులు ఎవరూ లేరని ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారంకు ఢిల్లీ నుండే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

# ఎన్నికలు ముగిసే వరకు సమావేశాలుపై నిషేధం

గ్రామ పంచాయతీలకు నిర్వహించనున్న మూడవ సాధారణ ఎన్నికలు-2025ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు పనిచేస్తుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సమావేశాలు, ప్రచారాలపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా మద్యం విక్రయం, రవాణా, వినియోగంపై ఎక్సైజ్ చట్టం ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు.



## మార్కెట్‌లో మార్కెట్ యార్డులో
# విజిలెన్స్ అధికారుల తనిఖీలు

### ప్రైవేటు వ్యాపారుల పత్తి కొనుగోళ్లపై ఆరా

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పత్తి మార్కెట్‌పై రాష్ట్ర విజిలెన్స్ అధికారుల బృందం దృష్టి సారించింది. పత్తి కొనుగోలులో జరుగుతున్న అక్రమాలు, రైతులు పడుతున్న ఇబ్బందులు, మార్కెట్ కు రాకుండా ప్రైవేట్ వ్యాపారస్తులు కొంటున్న పత్తి వివరాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. మంగళవారం ఆదిలాబాద్‌లో విజిలెన్స్ బృందం అధికారులు అనిల్ కుమార్, దినేష్ చంద్ర, వరుణ్ ప్రసాద్, ప్రశాంత్ రావులు తనిఖీలు చేశారు. మార్కెట్ యార్డ్‌లో ఉన్న పత్తి కాంటాలను పరీక్షించి, ప్రైవేట్ జిమ్మింగ్ మిల్ నుండి తెమశాతం ఎక్కువ ఉంది అని వెనక్కి పంపిన పత్తి బండి నుండి పత్తి తేమ శ్యాంపుల్‌ను సేకరించారు. సీసీఐ పత్తి తేమ శాతంలో తేడా రావటంతో పలు జీన్నింగ్ ఫ్యాక్టరీలలో తేమ శాతం మెషిన్ లను తనిఖీ చేశారు. మరోవైపు పత్తి మార్కెట్ జరుగుతున్న అక్రమాల, సమస్యలపైన విజిలెన్స్ అధికారులకు జాగృతి జిల్లా నాయకులు వివరించారు. వేలి ముద్ర వ్యవస్థతో వృద్ధ రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రక్త సం బంధికులలో ఒకరి వేలిముద్ర అయినా అనుమతి ఇవ్వాలని కోరారు. పత్తి నాసిరకం వస్తుంది అనే కారణంతో మరోసారి రూ.50 ల ధర తగ్గించనుందని ఇప్పటికె రైతు అధిక వర్షాలతో నష్టాల్లో ఉన్నాడని ధరలు పెంచాల్సిన సమయంలో ఈవిధంగా తగ్గిస్తున్నారని అన్నారు. తేమ శాతం 8 వచ్చిన పత్తికి ఇన్సెంటివ్‌లు కూడా ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వలేదని రైతులకు ఇప్పించాలని కోరారు.